VISALAANDHRA, VIJAYAWADA.

రిజిష్టర్డు నెం. 6097 4 ఎడిషనులు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 1 ★ విజయవాడ : శనివారం; జూలై 12, 1952 ★ సంచిక 21

'విశాలాంధ్ర' ప్రకటన రేట్లు

క్యాజువల్ రేట్లు
సింగిల్ కాలమ్ ఒక అంగుళం రు 7-0-0
51 అంగుళాల కాంట్రాక్టు ,, రు. 6-0-0
101 అంగుళాలకు పైగా ,, రు 5-0-0
సంక్షిప్త ప్రకటనలు.
ఒక్కలైను రు 1-0-0

కంపెనీ ప్రాస్పెక్టస్ మొ॥ వాటికి.
పూర్తి పేజీ రు 1000-0-0
అర్ధ పేజీ రు. 500-0-0

వివరాలకు. మేనేజరు, అడ్వర్టయిజ్ మెంటు సెక్షన్
. 'విశాలాంధ్ర' పోస్టుబాక్సు 83, విజయవాడ-2

"విశాలాంధ్ర" చందా వివరాలు

సంవత్సర చందా రు. 24-0-0 | 6 మాసములకు రు 6-6-0
అర్ధ ,, ,, 12-0-0 | నెలసరి చందా 2-2-0
విడి ప్రతి 0-1-0

ఆదివార సంచిక చందా వివరాలు

సంవత్సర చందా రు 6-0-0 అర్ధసంవత్సర చందా రు. 3-8-0
విడి ప్రతి 0-2-0

పార్లమెంటులో నిరంకుశ చట్టాలకు అడుగడుగునా ప్రతిఘటన

టీ, కాఫీ తోటలపై ఆదాయపు పన్ను

విధించగలమని ఆర్థికమంత్రి ప్రకటన

వ్యవసాయాదాయాలపై పన్ను వేయటం చిక్కులతోకూడిన విషయమని వాదన

మద్రాసు, జులై 10

వ్యవసాయాదాయాలపై పన్ను విధించటం చాలా చిక్కులతో కూడిన విషయమని, అందుకోసం వ్యవసాయదారులు లెక్కలు వుంచవలసి వస్తుందని, 6 రోజులుగా బడ్జెటుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం నేడు అసెంబ్లీలో పేర్కొన్నారు. టీ, కాఫీ, తోటలపై ఆదాయపు పన్ను విధించగలమని చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా ప్రసంగించారు

"బడ్జెటుపై నిర్మాణాత్మక విమర్శలు చేసిన వారందరికీ అభినందనలు బడ్జెటును మొదటినుండి చివరవరకు వ్యతిరేకించినవారికి నా ప్రత్యేకాభివందనాలు.

"ప్రతిపక్షంవారు 'అరాచకం' అనే మాట ప్రయోగించగానే అభ్యంతరం తెలుపుతున్నారు. ప్రతిపక్షనాయకుడు ఒక విషయం తెల్సుకోవాలి 'అరాచకం' అంటే డెమొక్రాటిక్ ఫ్రంట్ అంతా అరాచకాన్ని కోరుతున్నట్లుగా నేను ఆరోపించినట్లుగా భావించకండి హింసను, అరాచకాన్ని నమ్మే సిద్ధాంతాలకు కిట్టుబడివున్న ఒకపార్టీనిగూర్చి మాత్రమే నా ఆరోపణ అని స్పష్టం చేస్తున్నాను. దీన్ని గురించి అపార్థం చేసుకోకండి.

విశ్వనాథం : కమ్యూనిస్టుపార్టీ ప్రకటించిన పాలసీనిబట్టి అది హింసను, అరాచకాన్ని కోరుతున్నట్టు కనబడదు. దీనిమీద యింత రభస ఎందుకో తెలీదు కమ్యూనిస్టుపార్టీ హింసను సాగిస్తున్నట్లు ఆధారాలుంటే సభానాయకుడు యిక్కడ సభముందు వుంచవచ్చు.

సుబ్రహ్మణ్యం విశ్వనాథంగారు ఒక్క డెమొక్రాటిక్ ఫ్రంట్ తరఫునే గాక అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ తరఫున కూడ మాట్లాడుతున్నారు కమ్యూనిస్టుపార్టీ గనుక హింసను విసర్జించితే మాకంటే సంతోషించేవారెవరూ వుండరు.

"శ్రీ నాగిరెడ్డి బడ్జెటు అంకెలమయంగా వుందనీ, ఎవరికీ అర్థంకాకుండా వుందనీ అన్నారు అది నిజమే, బడ్జెటు సామాన్య మానవునికి కూడ అర్థమయ్యేటట్లుగా వుండాలి సులభంగా అర్థమవడానికి వీలుగా బడ్జెటు వివరాలనుగూర్చి ఒక స్టేట్ మెంట్ తయారు చేయమని ఫైనాన్సు డిపార్టుమెంటువారికి చెప్పాను. వారు బడ్జెటును తయారుచేయటంలో మునిగి వుండటంవల్ల అది తయారవడం సాధ్యపడిరిదిగాదు. తయారవగానే సభ్యులందరికీ యిస్తాము.

గంజి కేంద్రాలు

కడపజిల్లాలో గంజి కేంద్రాలను నిలిపివేయమని ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్లు రామమూర్తి చెప్పారు రామ్మూర్తి యిక్కడ లేనందుకు విచారిస్తున్నాం రామమూర్తి ఒకస్టేటుమెంట్ చేసి పారిపోయాడు (నాగిరెడ్డి-నేను ఆయన తరఫున మాట్లాడటానికి ఉన్నాను లెండి)

కడపజిల్లాలో గంజి కేంద్రాలన్నీ మూయబడితివని ప్రభుత్వం చెప్పలేదు 20 మందికంటే తక్కువ ప్రజలు వచ్చే గంజి కేంద్రాలను మాత్రమే కిలక్టరు తన విచక్షణ ఉపయోగించి మూసివేయవచ్చని ప్రభుత్వంచెప్పింది బళ్ళారి జిల్లాలో 2 కేంద్రాన్ని 20 మందికంటే తక్కువ వస్తున్నారనిచెప్పి మూసివేయడం జరిగింది

(నాగిరెడ్డి కడపనుండి వచ్చిన ఒక టెలిగ్రాంను ఆధారం చేసుకొని రామమూర్తి అలా చెప్పాడు) అవసరమున్నంతకాలం గంజి కేంద్రాలు నడుపబడతాయి.

కరువు పనులు

కంట్రాక్టరులకు కరువుపనులు అప్పగించటంవల్ల చెడు ఫలితాలు కలుగుతున్నాయని కొందరు సభ్యులన్నారు. అక్కడక్కడ కంట్రాక్టర్లు అన్యాయంగా ప్రవర్తించవచ్చు కాని యిది సాధారణ నియమంగా చెప్పడానికి వీలులేదు. కరువు పనులను పి. డబ్లియు డి. శాఖకు అప్పగించాం. (నాగిరెడ్డి అన్ని పనులనుకాదు) అన్ని కరువు పనులను ఆ శాఖకు అప్పగించడం సాధ్యపడదు. తక్కావీ అప్పులు పెద్ద పెద్ద పెట్టుబడిదార్లకు మాత్రమే యివ్వబడుతున్నాయని రామమూర్తి అన్నారు. పట్టాదార్లలో 95 వంతులు చిన్న పట్టాదార్లే పట్టుదార్లందరికీ తక్కావీ అప్పులను యిస్తున్నాం.

(మిగతా 4వ పేజీలో)

20 నిముషాల్లో 3 సార్లు ప్రతిపక్షాలచే ఓటింగ్ డిమాండ్

క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ సవరణ బిల్లుపై ప్రజా ప్రతినిధుల సభలో తీవ్రమైన చర్చ

న్యూఢిల్లీ, జులై 10

ఇదివరకెన్నడూ లేనంతటి దృఢవిక్యతను, తీవ్ర ప్రతిఘటనను గత రెండుమూడు రోజులుగా భారత పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రదర్శించాయి. కాంగ్రెసు పాలకులు అతి నిరంకుశ శాసనాలను ప్రవేశపెట్టడాన్ని అడుగడుగునా అతి దృఢసంకల్పముతో సవాలు చేశాయి.

యీ వేళ క్రిమినల్ ప్రోసీజర్ కోడ్ (సవరణ)బిల్లుపై 20 నిముషాల్లో మూడుసార్లు పట్టుదలతో ఓటింగును ప్రతిపక్షం డిమాండ్ చేయడం సంభవించింది.

ప్రజాతంత్ర వాదులంతా ఆసహ్యించుకొంటున్న ప్రివెంటివ్ డిటెన్షన్ పట్టాన్ని మరో రెండు సంవత్సరాల వరకూ పొడిగించేందు ఒక బిల్లును హోమ్‌శాఖా మంత్రి ప్రవేశపెట్టాడు. సివిల్ అధికారులు తా మవసర మనుకొన్నప్పుడు సాయుధ, విమాన, నౌకా బలగాల సహాయం తీసుకొనేందుకు అధికారమిచ్చే క్రిమినల్ ప్రాసీజరుకోడ్ సవరణబిల్లు అంటూ మరొకదానిని నేడు ప్రవేశపెట్టారు.

బిల్లులోని ప్రమాదకరఅంశాలు

ఒకఊరేగింపును గాని ప్రదర్శనాన్ని గాని, సభనుగాని అణచివేయడానికి, చెల్లాచెదురు చేయడానికి ఈ బిల్లు మామూలు మేజస్ట్రేటుకు కూడా విమాన, నౌకా బలగాల సహాయం తీసుకొనే అధికారం యిస్తోంది ఆకాశాన్నుండి ప్రజలపై వైమానికదళం బాంబులు వేయడానికీ నావికాబలగం మెషిన్ గన్‌లను జనసమూహంపై ప్రయోగించడానికి యీ బిల్లు అధికారం యిస్తున్నది.

డాక్టర్ కట్జూ తన సమాధానంలో సివిలియన్ ప్రజలపై బాంబులు వేయడము జరగదని చెప్పినప్పటికీ, కాంగ్రెస్ సభ్యులు అలాంటి అవసరం రావచ్చునని స్పష్టంచేసి చెప్పడం జరిగింది.

దానితో ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసు పాలకుల నిజ భావాన్ని గ్రహించగలిగారు. ఒక్క ముక్కలో చెప్పాలంటే పార్టీ, సిద్ధాంత విచేధాలను విస్మరించి కాంగ్రెసు నిరంకుశత్వాన్ని అడుగడుగునా ప్రతిఘటించడానికి సిద్ధమయ్యారు.

వెనుకటిరోజుల జ్ఞప్తి కొచ్చాయి

వెనుకటి బ్రిటిష్ పరిపాలనా రోజుల్లో కేంద్రశాసనసభలో పరాయి ప్రభుత్వ నిర్బంధశాసనాలను కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా ఎదుర్కొన్న ఘటనలు నేడు జ్ఞప్తికొచ్చాయి. సభలో అలాంటి ఉద్రిక్తి పరిస్థితే నేడు కూడా పొడసూపడం గమనించవలసిన విషయం. ప్రతిపక్షాల నాయకులంతా ప్రభుత్వాన్ని చాలా మాటుగా విమర్శించారు డాక్టర్ కట్జూను జనరల్ డయ్యర్‌తోనూ, జంగ్-కై-షేక్‌తోనూ రావణాసురుడితోనూ పోల్చడంవరకూ ప్రతిపక్ష సభ్యుల విమర్శన వెల్లిందంటే సభలో వున్న తీవ్రవాతావరణాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చు

డాక్టరు కట్జూ చెప్పిన హామీలకు ప్రతిపక్షసభ్యులు యేమాత్రం తృప్తి పడలేదు.

20 నిముషాల్లో మూడు సార్లు ఓటింగు

బిల్లు సూత్రాలపై జరిగిన చర్చ ముగింపుకు ప్రభుత్వం ప్రతిపాదించగా ప్రతిపక్షం ఓటింగును కోరింది 254 గురు అనుకూలంగానూ 89 మంది ప్రతికూలంగానూ ఓటు చేశారు బిల్లును చర్చకు తీసుకునే సమస్యపై మరల ఓటింగు తీసుకోగా 262 ప్రభుత్వ పక్షానికీ 88 ఓట్లు ప్రతిపక్షానికీ వచ్చాయి

మరల ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా బిల్లును చర్చించేముందు ప్రజాభిప్రాయానికి షెడ్యూల్స్ ప్రతిపాదనపెట్టగా డిప్యూటీస్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు ఓటింగు తీసుకోనేందుకు సభ్యులు తమస్థానాలనుండి లేవడానికి అంగీకరించలేదు తమతమ స్థానాల్లోనే నిలబడమని కోరారు. ప్రతిపక్షం 82 వోట్లను లెచ్చుకోగలిగింది.

గోపాలన్ విమర్శ

బిల్లును వ్యతిరేకించిమాట్లాడుతూ కమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ సివిల్ అధికారులు విమాన, నావికా బలగాల సహాయం తీసుకోవలసిన అవసరమేమివచ్చిందని ప్రశ్నించారు (గోపాలన్ ప్రసంగంలో కొన్నిఅంశాలను మరికొంతమంది సభ్యుల ప్రసంగాలను అందినంతవరకు నిన్న యిచ్చాం, -సంపాదకవర్గం] అకేకి చోట్ల మామూలు పోలీసు కాల్పులు జరిగిన చోట్లనే విచారణ జరిపించడంలేదు కొన్నిచోట్ల కాల్పులకు కారకుడయిన పోలీసు ఆఫీసరునే విచారణ జరిపించమని ప్రభుత్వం కోరడం జరుగుతున్నది. సహజంగా అతడు తన చర్యను సమర్థించుకొంటాడుగదా!

ఇలాంటిబిల్లులవలన ప్రజల్లో మరింత ద్వేషభావం, అసంతృప్తి కలిగి తీరుతుంది ఎందువల్లనంటే యీనాడు తను దుర్భర పరిస్థితులను భరించలేక నిరుద్యోగంతోనూ, తిండిలేక బాధపడే వారే ప్రధానంగా యీ ఊరేగింపుల్లోనూ, ప్రదర్శనాల్లోను ఉండడం కద్దు. తమ పరిస్థితులను బాగుపరచమని ప్రదర్శనాలద్వారా, సభలద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు వారికి హక్కుంది. పార్లమెంటు వారి కోర్కెలను తీర్చడానికి ప్రయత్నించేందుకు బదులు వారిని అణచివేయడానికి యిలాంటి నిరంకుశ శాసనాలను చేయడం ఏ మాత్రం క్షంతవ్యం కాదు.

సభబయట అహింసావాదం సభలోపల హింసావాదం

డాక్టర్ యస్. బి ఖరే (నేషనల్ డెమొక్రటిక్ పార్టీ) బిల్లును ప్రతికూలించుతూ యిలా అన్నారు.

ఈసభ బయట కాంగ్రెసుప్రభుత్వ సభ్యులు అహింసయెడల తమ ఆప్యాయతను ప్రదర్శించేవిషయంలో విసుగు చెందరు కాని సభలోపలమాత్రం అతి క్రూరమైన ఆయుధాలనుపయోగించడానికి అధికారాన్ని కోరుతారు ఈ బిల్లుద్వారా దేశంలో శాంతి స్థాపించడమే తమలక్ష్యమైతే - నేడు మీరనుసరిస్తున్న యీ పద్ధతులలో మీరు "శ్మశాన శాంతిని" మాత్రమే స్థాపించగలుగుతారు.

డాక్టర్ ఖరే తన ప్రసంగాన్ని ముగిస్తూ కిసీసం యీ బిల్లును ప్రజాభిప్రాయానికైనా లేక సెలక్టు కమిటీకైనా పంపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పి వి. రాఘవయ్య (కమ్యూనిస్టు, ఒంగోలు) మాట్లాడుతూ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించేందుకు హోమ్‌శాఖా మంత్రి అంగీకరించాలని కోరారు. అప్పుడే యీ బిల్లుపై ప్రజల, పత్రికల అభిప్రాయం తెలియడానికి అవకాశం కలుగుతుందన్నారు.

కట్జూ వివరణ

హోమ్‌శాఖా మంత్రి బిల్లు ఆశయాలను వివరించుతూ యిలా అన్నారు!

ప్రస్తుతానికి సివిలియన్ అధికారులు తామవసరమను కొన్నప్పుడు సాయుధ పోలీసుల సహాయాన్ని తీసుకోవడానికి మాత్రమే అవకాశం ఉంది ఇప్పుడు తతిమ్మా శాఖలైన వైమానిక, నావికా బలగాలను కూడా పిలువవచ్చని ఉంది అంతకంటే యిదివరకు అమలులోవున్న బిల్లుకూ దీనికీ తేడాలేదు. ఈ మాత్రానికే "యీ దుష్టప్రభుత్వం మామూలు ప్రజలపై ఆకాశాన్నుండి బాంబులు వేయాలని కోరుతున్నదన్న" విమర్శకు నాను చాలా ఆశ్చర్య పడుతున్నా అలాంటిభావం ప్రభుత్వానికిగాని, యీ సభలో నూటికి 90 మందికిగాని ఎన్నడూ మనసులోకైనా రాలేదు "అలాంటి దుష్టవిమానికి ఏ మాత్రం అవకాశంలేదు."

ఆర్ వేలాయుధన్ (కమ్యూనిస్టు) ఈ బిల్లు ప్రజాభిప్రాయానికి పంపాలని కోరుతున్నా

డాక్టర్ కట్జూ ప్రజాభిప్రాయానికి పంపవలసిన కారణం నాకు కనిపించడంలేదు కలకత్తాలో కొట్లాటలు జరిగినప్పుడు వారు యాసిడ్ బల్బులూ, బాంబులూ వగైరాలను ఉపయోగించారు పోలీసులపద్ద అలాంటి ఆయుధాలు లేకపోయినాయి. అవిధమైన పట్టినియంత్రణగా గుమిగూడిన ప్రజలను కెళ్ళగొట్టడానికి

(మిగతా 4వ పేజీలో)

పార్లమెంటులో ప్రధాని మాటలు

గోపాలన్, డా॥ సహాల అభ్యంతరం

న్యూఢిల్లీ, జులై 11

ప్రజాప్రతినిధుల సభలోని ప్రతిపక్ష సభ్యులైన శ్రీ ఎ. కె. గోపాలన్, డాక్టర్ మేఘనాద సాహా (ప్రఖ్యాత భారత శాస్త్రవేత్త) గార్లు యీవేళ స్పీకర్ అనుమతితో సభలో ఒకవాత మూలకమైన ప్రకటనను చేస్తూ స్టాండింగు కమిటీ రద్దు విషయంలో జరిగిన చర్చ సందర్భంలో ప్రధాని వాడిన కొన్ని మాటలకు తమ అభ్యంతరాన్ని తెలిపారు

శ్రీ గోపాలన్ యిలా అన్నారు

జులై 4వ తేదీన ప్రధాని తన ప్రసంగంలో "తెలివి తేటలుగల ప్రతిపక్షాన్ని కోరతాను" అని అన్నారు ఈ మాటలు సభా గౌరవాన్నే భంగపరుస్తున్నాయి. అంతేకాదు ప్రధానికీ, యావత్తు ప్రతిపక్షానికీ, ఓటర్లకు అమాటలు అమర్యాదకరమైన పని భావిస్తున్నా. యీప్రధాని మాటలవలన సభలో దుస్సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టినట్లవుతుందికూడా

డాక్టర్ సహా తన ప్రకటనలో ప్రధాని "తనకు ఫానిటం అన్న పదానికి అర్థం తెలియదన్నాడు అంతేకాదు నాకు సైన్సులోనే సంబంధం తెగిపోయిందన్నాడు నేను నా సైన్సుతోనే గాక అంతర్జాతీయ రాజకీయాలతో కూడా సన్నిహిత సంబంధాన్ని కలిగివున్నాను అని అన్నారు"

ప్రధాని సెహూరీ సమాధానం చెపుతూ తాను ఆనాడన్న మాటలను సమర్థించుకొన్నారు.

రాష్ట్రోద్యోగులయెడ కేంద్రం పక్షపాతం

కేరళ అసెంబ్లీలో విమర్శ

త్రివేంద్రం, జూలై 10

నేడు కేరళ అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ జాన్ ఈ క్రింది వివరాలు వెల్లడించారు.

కేరళ రాష్ట్రంలోని కొన్ని శాఖలను — టెలిఫోన్, ఆడిట్, విమాన, ప్రచార, సాయుధ శాఖలు మొదలైనవి — కేంద్రం తీసుకున్నది వీటిలో రాష్ట్ర వుద్యోగులు 6584 మంది వున్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ శాఖలలోని వుద్యోగులు తమకు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో బాటు జీతాలు ఇవ్వడంలేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మేము కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము.

మరో ప్రశ్నకు జవాబు చెపుతూ, "గత సంవత్సరం వివిధ విద్యాలయాలలో మొత్తం 27 సమ్మెలు జరిగాయి" అన్నారు "వీటిని ఏ రాజకీయ పార్టీ విసా రెచ్చగొట్టిందా" అన్న మరో ప్రశ్నకు, "విద్యార్థులలో ఇలాంటి చర్యలు ప్రబలమవడానికి కారణం కమ్యూనిస్టుల ఆధ్వర్యానవున్న విద్యార్థి ఫెడరేషన్" అని ముఖ్యమంత్రి జవాబిచ్చారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గోపాల కృష్ణమేనన్ వేసిన మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి "కమ్యూనిస్టు సంబంధం వున్నందుకు ఇద్దరు ప్రభుత్వోద్యోగులు తొలగించబడ్డారు"ని తెలియజేశారు

కృషికపార్టీనుంచి ఇద్దరు అసెంబ్లీ సభ్యుల రాజీనామా

మద్రాసు, జులై 10,

అసెంబ్లీలోని కృషికలోక్ పార్టీ నుంచి శ్రీ కె. వీరన్నపడాల్ కె రామమూర్తినాయుడుగార్లు (నరిసాపట్నం నార్త్, కిజక్కువు) గార్లు రాజీనామాఇచ్చారు వీరుప్రస్తుతంఅసెంబ్లీలో "స్వతంత్రులు"గా వ్యవహరిస్తారట.

కుమరప్ప కమిటీ సూచించిన సంస్కరణలు

అమలు జరపాలని కౌన్సిల్‌లో చంద్ర రాజేశ్వరరావుగారి డిమాండు

మద్రాసు, జులై 10

నేడు మద్రాసు కౌన్సిల్‌లో బడ్జెటుపై తిరిగి కొనసాగిన చర్చలో ప్రసంగిస్తూ, వ్యవసాయ సంస్కరణలు అమలు జరపాలని శ్రీ చంద్రరాజేశ్వరరావుగారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కుమరప్ప కమిటీ రిపోర్టులో సూచించిన సంస్కరణలకైనా ప్రభుత్వం పూనుకోవాలన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"కాంగ్రెసు ప్రభుత్వానికి సంఖ్యాబలం ఎక్కువ ఉండవచ్చు కాని ఆ మెజారిటీ అనిశ్చలమైనది ఈ పరిస్థితిలో రెండేమార్గాలున్నాయి. అవి గవర్నరు పరిపాలనగాని, లేక తిరిగి ఎన్నికలు జరపడంగాని - ఎన్నిసార్లు ఎన్నికలు జరిపినా మేము సిద్ధంగానే వున్నాము ముఖ్య మంత్రి ప్రతిపక్షం ప్రతిపక్షం కోసమేనని విమర్శించటం తప్పు. ఆయన ప్రతిపక్షం ఏంచెబుతున్నదో వింటే, ఆలోచిస్తే ఈమాట అనలేడు.

ఫ్రంట్ కార్యక్రమం

డెమొక్రటిక్ ఫ్రంటుకు ఒక కార్యక్రమంవుంది ఈ కార్యక్రమాన్ని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' లాంటి పత్రికలుగూడా అభినందించాయి. రాజాజీ దీనిని అంగీకరిస్తే ప్రతిపక్షం ఏంచేస్తుందో తెలియగలదు

కాంగ్రెసువారు క్రితంలో రెవిన్యూ బోర్డును ఎత్తివేయాలన్నారు. కొత్త పన్నులు వేయకుండా వుండటమేగాక, పాత పన్నులన్నీ తీసి వేయాలన్నారు. ఇప్పుడీ పనులన్నీ చేయటానికి సిద్ధంగా వున్నారా?

అగ్ని పరీక్ష

ఈ బడ్జెట్‌కు అగ్నిపరీక్ష ఏమిటి? ప్రజా బాహుళ్యానికి ఎంతవరకు సహాయకారిగా వుంది? పారిశ్రామికాభివృద్ధికి ఎంతగా తోడ్పడుతుంది? ఉత్పత్తి పెరుగుదలకు ఎంత వరకు దోహదంచేస్తుంది? అన్నదే ఈ అగ్నిపరీక్ష

ప్రభుత్వం పన్నుల రూపంగా వసూలుచేసి దాన్ని ప్రజాశ్రేయస్సుకే ఖర్చుపెట్టాలి. దైనాలో దారిద్ర్యాన్ని రెండు సంవత్సరాలలో ఎలా రూపుమాపగలిగారో ప్రభుత్వంచే పంపబడిన రాయబారవర్గమే తెలియజేసింది ఈ ప్రభుత్వం 5 సంవత్సరాలలో ఏమీ ఎందుకు చేయలేక పోయింది?

మన దేశంలోని మనుష్య సంపదను వినియోగించుకోలేక పోతున్నాము పరిశ్రమల నభివృద్ధిచేసి, ప్రాజెక్టులను నిర్మిస్తే, జాతి అభివృద్ధి చెందుతుంది. ఈ అధోగతినుండి బయటపడగలము

వ్యవసాయ సంస్కరణలు

ప్రజల కొనుగోలుశక్తిని పెంచటానికి ప్రభుత్వం ఆలోచించాలి. ఆనాడే వారు త్యాగాలుచయ్యగలరు ఇంగుకు నేనొక చక్కటి గూడన చేస్తాను ఇందువలన ప్రభుత్వానికి ఎక్కువ ఖర్చుకూడా కాదు అదేమిటంటే వ్యవసాయ సంస్కరణలు అమలు జరపండి ఇవి విప్లవాత్మకమైన సంస్కరణలేమీకావు డెమొక్రటిక్ ఫ్రంట్ సూచించిన సంస్కరణలు అమలుపరిస్తే చాలు. (ఫ్రంటు కార్యక్రమంలో కొంత భాగాన్ని రాజేశ్వరరావుగారు చదివి వినిపించారు)

జమీందారీ రద్దుచట్టం చేసిన మేలే మిటి? ఇంతవరకు జమీందారు వసూలు చేస్తూవచ్చిన పన్నులను ఇప్పుడు ప్రభుత్వం వసూలుచేస్తున్నది. కొన్ని ప్రాంతాల్లో (ఉదా చల్లపల్లి) పూర్వం 3 రు. నుండి 6 రు. వర్గకు వున్న పన్ను ఇప్పుడు రెట్టింపు అయింది. ప్రభుత్వం లాండ్ రెవిన్యూ రిపోర్టు ప్రకటించింది. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశ్యం లేనపుడు ఈ రిపోర్టు లెందు

బంజరులు హరిజనులకివ్వాలి

రాయలసీమలో, గుంటూరు జిల్లాలో వేల ఎకరాల బంజరు, వుంది ఒంగోలులో ఒక భూస్వామికి 1500 ఎకరాలు ఇచ్చినా 5 ఏండ్లుగా 60 ఎకరాలుమాత్రమే సాగుచేయబడుతోంది. బంజరుభూములను హరిజనులకివ్వరాదా!

ఈ సంస్కరణలన్నీ కుమారప్ప రిపోర్టులో సూచించబడ్డాయి

ఫ్రంట్ కార్యక్రమం ప్రకారం పండించడానికి నాల్గవ వంతు భూస్వామికివ్వాలి. బంజరు లన్నిటినీ వ్యవసాయ కూలీలకివ్వాలి. వ్యవసాయ కూలీలకు కనీసవేతనాలు యివ్వాలి. వీటిని అమలుపరచేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందా?

ఆదాయపు పన్ను

"కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదాయపు పన్నులో చాలా తక్కువ భాగం ఇస్తోంది తమఆదాయంలోసగం "రక్షణ"కు ఖర్చుపెడుతోంది. ఆదాయపు పన్ను విధించడంలో పెద్దవారిని విడిచి పెడుతున్నారు. 150 కోట్లు వసూలు కావలసివుంటే, 100 కోట్లు కొట్టివేశారు.

రాజాజీ ఇవన్నీ కేంద్రానికి సంబంధించిన విషయాలు.

రాజేశ్వరరావు మనకూ సంబంధించినవే. దుర్వ్యయాన్నిగూర్చి కేంద్రానికి మనం తెలియజేయాల్సిన అవసరం వుంది

పోలీసు ఖర్చు

కాంగ్రెసు హయాంలో పోలీసు ఖర్చు 3 కోట్లనుంచి 7 కోట్లకు పెరి

(మిగతా 4వ పేజీలో)

'కాశ్మీర్ సమస్య లేకుంటే 25 కోట్ల ఖర్చు తగ్గి ఉండేది'

మద్రాసులో రక్షణ శాఖామంత్రి గోపాలస్వామి అయ్యంగార్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 10

కాశ్మీర్ సమస్య లేని పక్షంలో మన దేశరక్షణ ఖర్చును 25 కోట్లకుపైగా తగ్గించేందుకు వీలుండేదని ఇండియా రక్షణ శాఖామంత్రి శ్రీ యన్ గోపాలస్వామిఅయ్యంగార్ యీ వేళ యిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ మాట్లాడుతూ ఇంకా ఇలాఅన్నారు

కాశ్మీర్‌లోని మన సైన్యం ఇంకా నేడుకూడా దాదాపు యుద్ధ ప్రాతిపదికపైనే వున్నది 1949 జనవరిలో దిరిగిన "యుద్ధ విరమణ" తాత్కాలికి ఏర్పాటుమాత్రమే.

భారతీయ సైన్యం రక్షణ కొచ్చినందుకు కాశ్మీరు ప్రజలుచాలా ఆనందపడ్డారని అయ్యంగార్ అన్నారు

"కాశ్మీర్‌లో వుండేందుకు మనకు పూర్తి హక్కున్నది. కాశ్మీర్ యీనాడు ఇండియాలోని ఒక భాగం 1947 నుండీ అంతే" అని అయ్యంగార్ స్పష్టంచేశారు.

కాశ్మీర్ రక్షణకోసం ఇండియా ఏ మాత్రం ఖర్చుపెడుతున్నదన్న ప్రశ్నకు అయ్యంగార్ లెక్కలు చెప్పడానికి నిరాకరించారు.

25 కోట్ల రూపాయలను కాశ్మీర్ రక్షణకోసం ఖర్చుపెడుతున్నదనికొన్ని పత్రికలు ప్రచురించిన వార్త సరియైనదేనా అన్న ప్రశ్నకు అయ్యంగారు సమాధానం చెపుతూ కాశ్మీర్ సమస్య లేకుండా పరిస్థితులు మామూలుగా వుండివుంటే చాల డబ్బు మనకు ఖర్చు కాకుండా వుండేదన్నారు.

ఇంకా మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతూ గోపాలస్వామి అయ్యంగారు "మనకు సంబంధించినంత వరకూ ప్లెబిసైట్ తీసుకొనేటప్పుడు కూడా శాంతిభద్రతలకు అవసరమను కొన్నచో న్యాయమఅక్కడే వుండుతాం న్యాయశాస్త్రానికీ, రాజ్యాంగచట్టానికీ సంబంధించినంతవరకూ కాశ్మీర్ ఇండియాలోనిభాగమే. అయితే యీనాడు ప్లెబిసైట్‌కు ఆమోదించుతున్నామంటే కాశ్మీర్ ప్రజలు యికముందు ఇండియాలో వుండేందుకు యిష్టపడతారో లేదో తెలుసుకొనేందుకే. చివరి నిర్ణయం కాశ్మీర్ ప్రజలదేనన్నది ఇండియా ప్రభుత్వ నిర్ణయం కాశ్మీర్ ప్రజలకు వారు స్వేచ్ఛతంగా ఇండియాలోచేరి ఇండియాలోని 28 రాష్ట్రాంతర్గతమయ్యారన్న విషయాన్ని మేము యిదివరకే స్పష్టం చేశాం" అని తెలియజేశారు



"భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము"

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు [అధ్యక్షుడు] కంభంపాటి సత్యనారాయణ కాట్రగడ్డ రాజగోపాలరావు

విశాలాంధ్ర

12-7-52 శనివారం

విద్యావ్యాప్తికి ప్రభుత్వ అవరోధాలు

మద్రాసు ప్రభుత్వం ఈ యేడు విద్యావ్యాప్తికి ఖర్చు పెడుతూన్నంత ధనం ఏ శాఖకూ ఖర్చుపెట్టడంలేదని చెప్పుకొంటూంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతో శ్రద్ధచూపుతూన్నట్లు ప్రకటించుకొంటూంది

కాని, వాస్తవ పరిస్థితు లిందుకు భిన్నంగా ఉన్నాయి.

గత సంవత్సరం విద్యాశాఖకు మొత్తం ఖర్చులో 100 కి 19 ఖర్చుపెట్టబడితే, ఈ యేడు 100 కి 18 2/3 మాత్రమే. ప్రభుత్వం విద్యకు గతసంవత్సరం రు, 11 కోట్ల 80 లక్షలు ఖర్చుపెడితే, ఈయేడు రు. 11 కోట్ల 95 లక్షలు ఖర్చుపెడుతోంది. కాని, పోలీసు-జైళ్ళశాఖకుమాత్రం ఖర్చు రు. 8 కోట్ల నుంచి రు. 10 కోట్లకు పెరిగింది!

గత 5 సంవత్సరాలుగా విద్యపట్ల కాంగ్రెసు ప్రభుత్వ మవలంబిస్తూన్న విధానంలో ఎట్టిమార్పు లేదని మొన్న బడ్జెటు వివరాలుచూస్తే బోధపడుతుంది.

దీని ప్రత్యక్షఫలితాలు ఆంధ్రదేశంలోని ప్రతి విద్యాలయంలోనూ స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఉదాహరణకు, కృష్ణాజిల్లాలోని నాలుగు కళాశాలల్లోనూ ఇంటర్మీడియేటుకు సుమారు మూడువేలమంది విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకొంటే, వారందరికీ సీట్లు దొరకడంలేదు బందరు హిందూ కళాశాల అధికారులు గతసంవత్సరం 750 మంది విద్యార్థులకు సీట్లుయిస్తే, ఈ సంవత్సరం 500 మందికి మాత్రమే సీట్లు దొరికాయి. గుడివాడ కాలేజీలో ప్రతి దరఖాస్తుదారు రు. 200 నుంచి రు 300 వరకు కాలేజీకమిటీకి విరాళమిచ్చి తీరాలని ఒత్తిడిచేస్తున్నారు, లేదా రికమండేషన్ ఉంటే తీసుకొంటున్నారు.

హైస్కూళ్ళలో కొత్తసెక్షన్లు తెరవడానికి తగినంత మంది విద్యార్థులుంటేకాని కొత్తవారిని చేర్చుకోవడంలేదు. ఈ విధంగా వందలు, వేలవిద్యార్థులకు సీట్లు దొరక్కుండా పోతున్నాయి. స్కూళ్ళభవనాలకు, కొత్తక్లాసులు తెరవడానికి అదనంగా వసూలుచేసేధనం తల్లిదండ్రులమీద పరోక్షపు పన్నుల రూపంలో మోయలేనంత బరువువేస్తూంది.

దీనికితోడు ప్రభుత్వం రైతులమీద అదనపు శిస్తుభారం, "అభివృద్ధి" పన్ను విధిస్తోంది. వారు తమబిడ్డల చదువుకు అదనపుజీతాలు చెల్లించుకోలేని స్థితిలో ఉన్నారు.

ఈ పరిస్థితిని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ శాసనసభ్యులదృష్టికి తీసుకొచ్చింది. విద్యాశాఖపై గ్రాంట్లు అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు శాసనసభ్యులంతా, ఎక్కువధనాన్ని కేటాయించునట్లు ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావలసిందని విద్యార్థినాయకులు విజ్ఞప్తిచేశారు. విద్యార్థులంతా ఈ విజ్ఞప్తి మీద సంతకాలు చేస్తున్నారు. కొద్దిరోజుల్లో దాన్ని స్పీకరుకు సమర్పించదలచుకొన్నారు.

ఈ ఉద్యమాన్ని మేము హృదయపూర్వకంగా బలపరుస్తున్నాం పార్టీవిభేదాలతో ప్రమక్తి లేకుండా, విద్యార్థులు పెద్ద యెత్తున ఈవిజ్ఞప్తిమీద సంతకాలు చేయవలసిందనీ, అన్నిపార్టీల శాసనసభ్యులు వారికోర్కెలను బలపరచవలసిందనీ హెచ్చరిస్తున్నాం.

ఉపాధ్యాయుల జీతాలు

మొన్న 10 వ తేదీని మద్రాసు అసెంబ్లీలో కొందరు సభ్యులడిగిన ప్రశ్నలకు విద్యాశాఖమంత్రి జవాబిస్తూ, ఎలిమెంటరీ - సెకండరీ స్కూళ్ళలోని ఉపాధ్యాయులకు ప్రస్తుతం జీతాలు పెంచడం సాధ్యంకాదని చెప్పాడు

మన రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాథమికోపాధ్యాయునికిచ్చే జీతం సెక్రటేరియట్‌లో పనిచేసే ఆఫీసు జవాన్ల జీతం కంటే కూడా తక్కువ అనీ, మలబారులో నెలకు రు. 3 ల జీతం కూడా యిచ్చే స్కూళ్ళు ఉన్నాయనీ, ప్రతిపక్షసభ్యులు విమర్శించారు. మంత్రి జవాబివాస్తూ, ఈ విషయం ప్రభుత్వానికి తెలుసు నన్నాడు.

ఉపాధ్యాయులకిచ్చే స్కేళ్ళు ప్రయివేట్ స్కూళ్ళలో ఒక విధంగాను, ప్రభుత్వ స్కూళ్ళలో మరోవిధంగాను, జిల్లా బోర్డు స్కూళ్ళలో ఇంకోక విధంగాను ఉన్నాయని కొందరు సభ్యులు విమర్శించారు. ఈ వ్యత్యాసాలను తొలగించమని కోరారు.

దీనికి మంత్రి జవాబుచెబుతూ, ప్రభుత్వం ఈవిషయమై ఆలోచిస్తూందని చెప్పాడు.

ప్రతిపక్షసభ్యుల ప్రశ్నలకు విద్యాశాఖమంత్రి చెప్పిన జవాబులు చూస్తే, ఉపాధ్యాయుల యెడల కాంగ్రెసుప్రభుత్వం సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తూందని స్పష్టంగా తెల్సుకోవచ్చు రాష్ట్రంలో విద్యావ్యాప్తి ఎలా అరికట్టబడుతూందో అర్థం చేసుకోవచ్చు.

"నా మాతృభాషను అణచివేసే ప్రభుత్వాన్ని సహించను"

హైద్రాబాద్ అసెంబ్లీలో శ్రీ హనుమంతరావు ఉద్ఘాటన

హైద్రాబాద్, జూలై 8

ఉస్మానియా యూనివర్శిటీని కేంద్రం స్వాధీనపరచుకొని, దానిని- హిందీ యూనివర్శిటీగా చేయాలనేనిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేడు ప్రంట్ అసెంబ్లీపార్టీ కార్యదర్శి శ్రీ గుండవరపు హనుమంతరావు గారు ప్రవేశపెట్టిన తీర్మానంమీద చర్చ ప్రారంభమయింది మొదట దానిని యితర తీర్మానాలతో, హిందీయూనివర్శిటీగామార్చడం సబబేనని ఆమోదించే శ్రీ ఎక్బోటే (కాంగ్రెసు) తీర్మానంతో కలిపి, చర్చించాలని స్పీకరు సూచించారు. కాని, తర్వాత విరమించుకున్నారు. మొదట శ్రీ హనుమంతరావుగారి తీర్మానం ప్రవేశపెట్టబడింది

శ్రీ హనుమంతరావు తీర్మానం

ఉస్మానియా యూనివర్శిటీని కేంద్రం తీసుకొని, హిందీ విద్యాలయంగా మార్చేటందుకు ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రజాతంత్ర విరుద్ధం. హైద్రాబాదు ప్రజలకు నష్టకరం

1 స్టేటులోవున్న విశ్వవిద్యాలయం ఇది వొక్కటే.

2. హిందీ ప్రచారానికై, స్టేట్‌లోని ప్రజలలో ఎవ్వరికీ మాతృభాష కాని హిందీని యూనివర్సిటీ భాషగా చేయడం అన్యాయం

3. ఈ పని ప్రాంతీయ భావాలను అణచివేయడానికి చేసే ప్రయత్నమే అవుతుంది. జాతీయైక్యతకు యిది ఆటంకం కాగలదు

ఇది హనుమంతరావుగారి తీర్మానం యొక్క సంగ్రహం

పరాయిభాష వద్దు

దీనిని ప్రతిపాదిస్తూ హనుమంతరావుగారు తెలుగులో మాట్లాడారు కాంగ్రెసు సభ్యులనుంచి ఉర్దూలో మాట్లాడాలని డిమాండు వచ్చింది. కాని హనుమంతరావుగారు "నేను తెలుగులోనే మాట్లాడుతా. నామాతృభాషను అణచివెయ్యడానికి ప్రయత్నం జరుగుతూంది. నేను దానిని సహించను." అని వుపన్యాసం కొనసాగించారు.

"మన రాజ్యంలో తెలుగు, మరాఠీ, కన్నడం, ఉర్దూభాషలు మాట్లాడేవారున్నారు. కాని హిందీ మాట్లాడేవాళ్ళు లేరు. మనకి మాతృభాషల్లో విద్య నేర్పాలి కాని పరాయిభాష మనకువద్దు.

"కాంగ్రెసు నాయకులు చివరకు స్పీకరు కూడా మాతృభాషలో విద్యాబోధ కావాలంటారు. నరేంద్రజీ, హిందీ ద్వారా విద్యనేర్పే పద్ధతిని నిరసించారు గోలకొండ మొదలయిన పత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి కాని, కేంద్రం ప్రజాభిప్రాయాన్ని తృణీకరించింది. ఆలీయావర్ జంగ్ కుట్రచేసి యూనివర్శిటీని కేంద్రానికి అప్పగించి మనప్రజలకుద్రోహంచేశాడు

"మన రాష్ట్రంలో లేని భాషను మనపై రుద్దడం అపచారం. నాచిన్న తనంలో ఇంట్లో కూడా ఉర్దూ మాట్లాడడం గొప్ప అనుకొనేవాళ్ళం. ఏమంటే అది నిరంకుశ ప్రభుత్వపు భాష దానిని వ్యతిరేకించడాన్ని ఆంధ్రమహాసభ నేర్పింది. ఆంధ్రమహాసభ లేకుంటే తెలుగువాళ్ళు తమ భాషనే మరచిపోయేవారేమో. యిది సైజాం కాలంలో జరిగింది. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చాక మనకు వొరిగిందేమిటి? ఉర్దూ స్థానంలో హిందీని చొప్పిస్తున్నారు. భాషలకు మేము వ్యతిరేకంకాదు కాని మా భాషను నిర్మూలించి, పరాయిభాషను మాచేత పలికించే ప్రయత్నాలను మేం అంగీకరించం.

పరిశ్రమల విషయంలో పక్షపాతం

"పరిశ్రమల విషయంలో, గనుల విషయంలో ఈ అసెంబ్లీ స్వతంత్రించి పనిచేయడానికిలేదు. రైల్వేలను, పోస్టులు సౌకర్యాలనుకూడా ఇక్కడి ప్రజలకు, ముఖ్యంగా తెలుగు ప్రజలకు నష్టదాయకంగా వుండేటట్లు విభజించారు టెలిఫోనుశాఖ స్థితీ అంతే కేంద్రప్రభుత్వం ఇక్కడి రెండుకోట్ల ప్రజల క్షేమాలను గణించకుండా నిరంకుశంగా ప్రవర్తిస్తూంది

కాంగ్రెసు ప్రభుత్వ కుట్ర

"ఈ యూనివర్శిటీని కేంద్రం తీసుకోవడం వెనక పెద్దకుట్ర వుంది. నేడు ప్రజలు భాషారాష్ట్రాల ప్రాతిపదిక మీద విశాలాంధ్ర, ఐక్య కర్నాటక, సంయుక్త మహారాష్ట్రాలను ఏర్పచాలని కోరుతున్నారు

నెహ్రూప్రభుత్వం ఆప్రజావాంఛకు వ్యతిరేకం. దేశంలోని ప్రజల వ్యక్తిత్వాలను చంపేసి, హిందీ మాట్లాడేవారి నియంతృత్వం నిలపాలని ఆయన కోరిక. దానికై మాతృభాషల్ని తల ఎత్తనీయకూడదు ఈ దురుద్దేశంలో ఉస్మానియా యూనివర్శిటీని హిందీ యూనివర్శిటీగా మార్చడం ఒకభాగం"

ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభ వాయిదా

విజయవాడ, జూలై 10

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. విశ్వకృష్ణారావుగారిలా ప్రకటించుచున్నారు

ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభ కనిగిరిలో ఆగస్టు 1, 2, 3 తేదీలలో జరుగునని లోగడ ప్రకటించాం నెల్లూరుజిల్లా ఆహ్వాన సంఘంవారి కోరికపై ఇప్పటికే రెండు సార్లు వాయిదా వేయడంజరిగింది ముఖ్యులు అసెంబ్లీ సమావేశాల్లో నుండుటచే మహాసభకు తగిన ప్రచారం ఏర్పాట్లు జరగలేదనియు మరొకసారి వాయిదా వేయాలని ఆహ్వానసంఘం కోరియున్నది. అందుచే కాలనిర్ణయం లేకుండా మహాసభను వాయిదావేయుచున్నాము ప్రస్తుతం మహాసభను జరుపలేకపోయినందుకు క్షమించాలని రైతాంగాన్ని కోరుచున్నాము.

నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రయిమరీ డెలిగేట్లతో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరుపబడును. నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగును. జనరల్ బాడీ సమావేశపు స్థలము, తేదీలు తరువాత ప్రకటింపబడును.

బందరు టెక్నికల్ కాలేజీ విద్యార్థుల దుస్థితి

మద్రాసు, జూలై 8

కృష్ణాజిల్లా విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ ఎం ఆర్. సుందర్రావు, ఎమ్ ఎల్ ఏ. లైన శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ కె గోవిందరావు, శ్రీ వావిలాల, బందరు జాతీయకళాశాల విద్యార్థి శ్రీ జి వి కె. రామశాస్త్రిగారు కలసి నిన్న విద్యాశాఖామాత్యులు, శ్రీ ఎమ్. వి క్రిష్ణారావుగారిని పారిశ్రామిక మంత్రి యు కృష్ణరావుగారిని కలుసుకొని బందరు జాతీయ కళాశాల టెక్నికల్ శాఖ మూసివేసినందున, విద్యార్థులు జీవితాలు నాశనమయ్యే స్థితి ఏర్పడిందని తెలిపారు రెండవ సంవత్సరం కోర్సు పూర్తి అయ్యేటట్లయినా చూడాలని లేకపోతే మరొకచోట చేరే అవకాశమివ్వాలని అడిగినమీదట, మంత్రిగారు మరల ఆ విద్యార్థులకు పరీక్షలు పెట్టి, ప్యాసైనవారిని రెండవసంవత్సరంలోను కాని వారిని మొదట సంవత్సరంలోను చేర్చుకొనేటట్లు చేస్తామని అన్నారు

స్కూలుఫైనలు విద్యార్థుల పరీక్షా ఫలితాలు ఆలస్యముగా ప్రకటించుట, పుస్తకాలు ఆలస్యముగా అందజేయుట కాలేజీ, స్కూళ్ళలో సీట్లులేకపోవుట గురించి కూడా విద్యార్థి ప్రతినిధులు చర్చించారు పై సంగతులపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రిగారు వాగ్దానం చేశారు (మా వి.)

అఖిలభారత యువజన సంఘం

విజయవాడ, జూలై 7

గుంటూరు జిల్లా కారుమంచి గ్రామంలో (ఒంగోలుతాలూకా) అఖిల భారత యువజన కార్యకర్తల సమావేశం జరుగుతుంది. 'ప్రపంచ యువజన సమాఖ్యకు అనుబంధించబడ్డ అన్ని భారత యువజన సంఘాల ప్రతినిధులు ఈ సమావేశం గురించి ప్రాథమిక చర్చలు జరిపి, సమావేశం ఆంధ్రలో జరపాలని కోరారు ఈ సమావేశాన్ని తమ తాలూకాలో జరపాలని ఒంగోలు తాలూకా యువజన సంఘం ఆహ్వానించింది. అప్పుడే నిధిసమాళ్ళు ప్రారంభమైయ్యాయి ఈ మహాసభకు వివిధరాష్ట్రాలనుండి వివిధ పక్షాలకు చెందిన ప్రతినిధులువస్తారు.

అఖిలపక్ష సమావేశం జరపాలి

★

ఆంధ్రమహాసభకు బరంపురం ఆంధ్రప్రముఖుని విజ్ఞప్తి

వాడవాడలా సభలు: తీర్మానాలు

బరంపురం, జూలై 6

ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యులు శ్రీ జె వి. రమణమూర్తిగారు ఆంధ్ర రాష్ట్ర సమస్యను అందరి దృష్టికి తీసుకువచ్చినందుకు స్వామిసీతారాంకు ముక్కోటి ఆంధ్ర ప్రజలు ఋణపడి ఉన్నారని అభినందించారు ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీవారు అఖిలపక్ష సమావేశం ద్వారా రాష్ట్ర సాధనకు పూనుకోవాలని ముందుకు వచ్చినందుకు అభినందించుతూ, విశాల ప్రాతిపదికపై ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. పార్లమెంట్‌లోని సోషలిస్టు సభ్యులు స్వామి సీతారాం వెనుకి నిలబడతానున్నందుకు రమణమూర్తిగారు తమ సంతోషాన్ని వెలిబుచ్చుతూ పన్నుల నిరాకరణోద్యమం సాగించటానికికూడా స్వామిసీతారాం సిద్ధపడవలసిందేనన్నారు.

ఇన్నాళ్లనుండి ఆంధ్రరాష్ట్రం కోసం పాటుపడుతున్న ఆంధ్రమహాసభ ఇప్పుడు వెనుకబడక, వెంటనే స్వయంగా విజయవాడలో అఖిలపక్ష సమావేశం పిలిచి తన గౌరవం నిలబెట్టుకొని 40 సం॥ రాల ఆంధ్రరాష్ట్ర ఉద్యమాన్ని ఒక దరికి జేర్చాలనికూడా శ్రీ రమణమూర్తిగారు విజ్ఞప్తి గావించారు

పెనుగంచిప్రోలులో

నందిగామ తాలూకా పెనుగంచిప్రోలులో జూలై 8 వ తేదీ రాత్రి శ్రీ చుంచు పెదరాఘవయ్యగారి అధ్యక్షతన పెద్ద బహిరంగసభ జరిగింది తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావుగారుపాల్గొని సంచారు రాష్ట్రసాధనకు అఖిలపక్ష సమావేశం జరపాలనీ, నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలని తీర్మానించారు సభకు 1000 మంది హాజరయ్యారు.

సముద్రంపల్లెలో

కమలాపురం తాలూకా కమూనిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం శ్రీ అంకిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్ర ప్రజ వాంఛితమైన రాష్ట్రనిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, అందుకు తగిన సన్నాహాలు చేయాలని సమావేశంలో కోరారు అఖిలపక్ష సమావేశమును పిలవాలని తీర్మానించిన విశాలాంధ్ర కమిటీని అభినందించారు.

తురిమెర్లలో

నెల్లూరుజిల్లా కొవ్వూరుతాలూకా తురిమెర్లలో జూలై 8 వ తేదీన కాటంరెడ్డి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో జనాబ్ రహీంతుల్లా, కాటంరెడ్డి కృష్ణారెడ్డిగారలు ఉపన్యసించారు. వెంటనే భాషాప్రయుక్త రాష్ట్రవిభజన జరగాలనీ నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని తీర్మానించారు

గణపవరంలో

తాడేపల్లిగూడెం తాలూకా గణపవరంలో జూలై 2 వ తేదీన ఆంధ్రరాష్ట్రం కావాలని కోరుటకు బహిరంగసభ జరిగింది. సభకుముందు రాష్ట్రవాంఛను ప్రకటించుతూ ఊరేగింపు జరిగింది సభకు ఎమ్. వి ఎన్ కపర్ది అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ సంకు అప్పారావుగారు ప్రజాందోళన ద్వారనే అన్ని పార్టీలు ఒక సమావేశానికి సమకూడగలవు అప్పుడేఆంధ్రరాష్ట్రం సుసాధ్యమవుతుందని హెచ్చరించారు గ్రామగ్రామాన సభలజరిపి ప్రజాహృదయం ఎటులున్నదో వివిధ పక్షాల నాయకులకు తెలపాలన్నారు.

ప్రవాసాంధ్రుల ఉద్ఘోష

టిటాఘర్‌లోని ప్రవాసాంధ్ర సంఘ అధ్యర్యాన ప్రత్యేకాంధ్రరాష్ట్ర సాధనకు స్వామి సీతారామ్ చేస్తున్న ఉపవాసదీక్షకు సానుభూతి తెలుపుటకై జూన్ 8 వ వారంలో పెద్ద బహిరంగసభ జరిగింది. సభకు 1000 మంది పైగా హాజరయ్యారు శ్రీ రొచ్చి అప్పయ్యగారి రధ్యక్షత వహించారు

కోట్లకొలది ఆంధ్ర ప్రజలు చిరకాలంనుండి వాంఛిస్తున్న ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని నిర్మించుటకు నెహ్రూ ప్రధాని వెంటనే పూనుకోవాలని, శ్రీ రాజాజీ తన పక్షపాత వైఖరిని, బెదిరించి పాలించే ధోరణిని వదులుకుని రాష్ట్రసిద్ధికి తోడ్పడాలనీ, శ్రీ సంజీవ రెడ్డి, శ్రీ ప్రకాశం, శ్రీ రంగా, శ్రీ నాగిరెడ్డి గార్లు తమ విభేదాలు మాని ఐక్యకృషితో విశాలాంధ్ర సాధించాలనీ కోరుతూ తీర్మానించారు

కాకినాడలో

జూలై 8 వ తేదీన కాకినాడలో జరిగిన తూర్పుగోదావరిజిల్లా విద్యార్థి కన్వెన్షన్‌లో ఆంధ్రలోనుండే అన్ని రాజకీయ పక్షాలు సమైక్యమై ముక్కోటి ఆంధ్రులను ఒక్కుమ్మడిగా రంగంలోనికి వచ్చునట్లు కార్యక్రమాన్ని రూపొందించాలని అర్థించారు నిరాశలోపడి ఆంధ్రులకు తిరిగి ఉత్సాహం కల్పించినందుకు స్వామి సీతారాంను, వారి అనుయాయులను అభినందించారు.

పాలకోడేరులో

పాలకోడేరులో భీమవరంతాలూకా యువజన సంఘ ఆధ్వర్యాన జూన్ 30 వ తేదీన శ్రీ పాలకోడేటి సోమసుందరంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది శ్రీ సి యస్ ఆర్ ఆంజనేయులు, శ్రీ మత్స్యం, కె యస్ యస్ రామరాజు, యం ఎల్ రాజు, (యువజన కార్యకర్తలు) కె. వి సోమరాజు (సోషలిస్టు) ఆంధ్రరాష్ట్రి నిర్మాణం తక్షణం జరగాలని హెచ్చరించుతూ మాట్లాడారు అనంతరం ప. గో. జిల్లా బోర్డు సభ్యులు శ్రీ కె నరసరాజుగారు (కాంగ్రెసు) ఆంధ్రరాష్ట్రం ఆంధ్రుల జన్మహక్కు అన్నారు. వివాదగ్రస్తం కాని ప్రాంతంతో రాష్ట్రం ఏర్పాటుచేయాలన్నారు.

జిన్నూరులో

పశ్చిమగోదావరిజిల్లా జిన్నూరులో జూలై 4 వ తేదీన గ్రామ మహిళా సంఘ సమావేశం శ్రీమతి భూపతి రాజు వెంకాయమ్మగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రరాష్ట్ర విషయమై స్వామిజీ కృషిని అభినందించుతూ, అన్ని వర్గాలను కలిపి ఐక్య కమిటీని నిర్మించి కృషి చేయవలసిందిగా స్వామిజీని కోరుతూ తీర్మానించారు కృష్ణా పెన్నార ప్రాజెక్టు ఆంధ్ర ప్రజల కోర్కెకు విరుద్ధం గనుక దానిని నిలుపు చేయాలని కోరారు.

ఒంగోలులో

ఒంగోలు తాలూకా మహిళా కార్యకర్తల సమావేశంలో ఒంగోలులో జూలై 4 వ తేదీన సభ జరిగింది ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేయాలని, అందులో రాష్ట్ర మహిళా నాయకురాండ్రు కూడా ఉచిత పాత్ర నిర్వహించాలని, కోరుతూ తీర్మానించబడింది. కృష్ణా పెన్నార ప్రాజెక్టును ప్రాంతీయ పక్షపాత దృష్ట్యా అమలు పరుపబూనుకున్న రాజాజీ చర్యను నిరశించారు

జూలై 5, 6 తేదీలలో, సమావేశమైన ఒంగోలు తాలూకా యువజన కార్యకర్తల సమావేశంలో కూడా రాష్ట్రవాంఛ ప్రకటించుతూ తీర్మానించారు

బందరులో

బందరు పట్టణ యువజన సంఘ కార్యకర్తల సమావేశం జూలై 8 వ తేదీన నిమ్మగడ్డ సత్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమైంది వెంటనే రాష్ట్రస్థాపనకు, అన్నిపార్టీలు వారి వారి రాజకీయ విభేదాలు వదలి ఐక్య ఉద్యమం స్థాపించాలని కోరుతూ తీర్మానించారు

పట్టణ విద్యార్థి సంఘ సమావేశం కూడా జూలై 4 వ తేదీన అఖిలపక్ష సమావేశం జరపాలని తీర్మానించింది

మిట్టగూడెంలో

తిరువూరుతాలూకామిట్టగూడెంలో జూలై 8 న శ్రీయుత తన్నీరు అంజయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ ఆకి వేణుగోపాలరావుగారు ఆంధ్రరాష్ట్రసిద్ధికి కాంగ్రెసు నాయకత్వం ఏవిధంగా అడ్డుతగులుతూ, ఆచరణలో వ్యతిరేకించుతున్నదో వివరించారు అన్నిపార్టీల సమావేశం జరపాలని కోరుతూ తీర్మానించారు

వనస్పతి ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె నిర్ణయం

మంగళగిరి, జూలై 2

ఇక్కడే సమీపంలోనున్న ఈస్టు కోస్టు ఫుడ్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (వనస్పతి ఫ్యాక్టరీ)కు చెందిన కార్మికులు యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ గుత్తా రాజారావుగారి అధ్యక్షతను సమావేశమై తమ కోర్కెలను తెలియపరచుతూ, మేనేజిమెంటుకు ఇవ్వబడిన మెమొరాండంకు గురించి మేనేజిమెంటుతోను, ప్రభుత్వంతోను జరిపిన సంప్రతింపులు విఫలమైనందున సత్యాంతరంలేక సమ్మె చేయుటకు నిర్ణయించుకున్నారు

సమ్మె బ్యాలెట్ తీసుకొనగా హాజరైన కార్మికులు సమ్మెకు అనుకూలంగా ఏకగ్రీవంగా ఓటుచేశారు

మెమొరాండంలోని ప్రధాన కోర్కెలు

(1) 8 నెలల సర్వీసు పూర్తిచేసిన ప్రతికార్మికుని పర్మనెంటు లిస్టులో చేర్చాలి.

(2) ప్రస్తుతం 15 రోజులు తప్ప ఇంకేలవులు లేనందున, సిక్‌లీవు 15 రోజులు, క్యాజువలు లీవు 15 రోజులు, సివిలేజులీవు 15 రోజులు, యివ్వాలి

(3) కంపెనీలో పని చేయువారి జీతాలస్కేలు ఈ విధంగా వుండాలి నిపుణులకు రు 75-10-125-15-200 హెల్పర్సుకు ,, 60-7-95-10-145 కూలీలకు ,, 55-5-70

4) గుంటూరు వ్యయసూచిక ప్రకారం కరువుభత్యం ఇవ్వాలి.

5) ఆఫీసుస్టాఫ్‌తో సహా 2 వర్కుటైం చేయించిన ప్రతిఒక్కరికి డబుల్ వేజస్ ఇవ్వాలి.

6) సైటు అలవెన్సు జీతములో నాలుగోవంతు ఉండాలి

7) సంకి 2 జతలు దుస్తులు యివ్వాలి. వాచిమెన్ లకు దుస్తులతో పాటు, రైన్‌కోటు, బ్యాటరీలైటు, బూట్లు సప్లయిచేయాలి

8) కంపెనీ పనివారికి యివ్వబడు అన్ని సౌకర్యములు యెట్టి మినహాయింపులు లేకుండా ఆఫీసుస్టాఫ్‌కు కూడా వర్తింపచేయాలి.

ఫారెస్టరు అక్రమం

మంగళగిరి, జూలై 5

కృష్ణానిమెంటు కంపెనీలో పనిచేసే వందకుంటుంబాల కార్మికులు దాదాపు 5 సం॥ నుండి 372 నెం ఫారెస్టులో యింట్లువేసుకుని నివసించుతున్నారు ఈ స్థలాన్ని కంపెనీవారు కాజేయాలని ఇక్కడి ఫారెస్టరును బుట్టలో వేసుకుని, ప్రయత్నిస్తున్నారు యీవిషయం క్రిందటి నెల జమాబందిలో కలెక్టరుగారికి కార్మికులు విన్నవించారు. అయినను జూన్ 29, 30 తేదీలలో ఫారెస్టరువచ్చి యిళ్ళు పీకివేయాలని లేకపోతే చర్యతీసుకుంటానని బెదిరించాడు. కాబట్టి ప్రభుత్వం కార్మికులకు తగునన్యాయం చెయ్యాలని కృష్ణా సిమెంటువర్క్స్ కార్మికసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఎ శివరామకృష్ణయ్యగారు వ్రాస్తున్నారు.

గొట్టిపాడులో

గుంటూరుతాలూకా గొట్టిపాడులో జూలై, 8 వ తేదీన శ్రీ కాటూరి రత్తియ్యగారి అధ్యక్షతను బహిరంగ సభజరిగింది. సభముందు 500 మందితో ఊరేగింపు జరిగింది శ్రీ బెల్లంకొండ వీరరాఘవయ్యగారుపన్యసించారు. వివాదగ్రస్తం కాని ప్రాంతాలలో ఆంధ్రరాష్ట్రం నిర్మించాలనీ, నైజాం నవాబు ఆస్తులను స్వాధీనంచేసుకుని విశాలాంధ్రలో అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలని, అన్నిపార్టీలకలిసి పని చేయాలని కోరుతూ తీర్మానించారు.

పరుచూరులో

జూలై 8వ తేదీన పరుచూరులో పొగాకు కార్మిక సంఘం, మోటారు వర్కర్సు యూనియన్ రైతు సంఘం కమ్యూనిస్టుపార్టీల అధ్వర్యాన పదిఎడ్లజతలతో బ్రహ్మాండంగా ఊరేగింపు జరిగింది శ్రీ తులసి వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు. శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారు మాట్లాడారు. హైదరాబాద్‌తో సహా విశాలాంధ్ర నిర్మించాలని తీర్మానించారు

భావి ఆంధ్ర పౌరుల ఆందోళన

జూను ఆఖరివారలో కృష్ణా జిల్లాలోని ఇందుపల్లి, మానికొండ, తోట్లవల్లూరు, అకునూరు, తేలప్రోలు, వెనమలూరు, పునాదిపాడు గ్రామాలలో విద్యార్థి ఫెడరేషను సమావేశాలలో వెంటనే అఖిలపక్ష సమావేశాలు జరిపి, ఆంధ్రరాష్ట్రి సాధనకు పూనుకోవాలని తీర్మానాలు గావించబడినవి.

రొంపేరు రైతులపై పోలీసుల దాడి

బాపట్ల, జూలై 9

బాపట్ల తాలూకా రొంపేరు క్రింద వున్న బంజరు భూములను బీదరైతులు దాదాపు 20, 30 సంవత్సరాల నుంచి కూడా సాగుచేస్తున్న వారున్నారు.

రాజకీయబాధితులనే పేరుతో ప్రభుత్వం ఎక్కడెక్కడి నుంచో కొంతమంది తమ తాబేదారులను ఏరికోరి తెచ్చి ఈ భూములను వారికి కట్టబెట్టాలని ప్రయత్నించుతోంది.

బాపట్ల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారి ఆర్డర్ ప్రకారము రాజకీయ బాధితులకు ఇచ్చిన భూముల్లోకి ఇతరులెవ్వరైనా ప్రవేశించినచో వారిపై తగిన చర్య తీసుకొనబడునని, శిక్షించబడుదురని టాం - టాం ద్వారా తెలిపారు ఇది అసరాగా తీసుకొని రాజకీయ బాధితులు అక్రమంగా భూముల్లోకి ప్రవేశించడం బహుగుతూంది.

ఈవిషయమై రైతులు 6 వ తారీకున డి.యస్. పి. దగ్గరకునూ, కల్టర్ దగ్గరకునూ వెళ్ళి బాపట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జారీచేసిన ఆర్డర్ అక్రమమనీ, ఆ విధంగా జారీచేయదగిన అధికారం పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు లేదనీ, తెలియజేసారు పైవిషయాలు విన్నతరువాత డి యస్. పి జిల్లాకలెక్టరు ఇద్దరుగూడానూ అల్లాంటి ఆర్డరువీడైనా జారీచేయబడినచో అక్రమమేననీ అంగీకరించుట జరిగింది.

ఈవేళ మామూలుగా బీదరైతులు తమ పొలాల్లోకి నాటులేసుకొనడానికి వెళ్ళారు. చాలాభాగం పొలాలు నాటారు. ఇంతలో రాజకీయ బాధితులు పోలీసులతో పొలాలపైకి దండయాత్ర జరిపారు. వేసిన నారును పీకివేసారు. తొక్కారు. పొలాల్లో పని చేసుకొంటున్న రైతులనందరినీ బయటకు రాకపోతే కాల్చి చంపుతానని పోలీసు ఇన్‌స్పెక్టరు దేవరగారు బెదిరించారు. ఇంతలో సంకా సీతారామయ్య అనే రాజకీయ బాధితుడు కర్రతీసుకొని మచ్చా అంజమ్మ అనే రైతు స్త్రీని కొట్టాడు. సబిన్‌స్పెక్టర్ దేవరగారు మొత్తం 22 మంది రైతులను అరెస్టుచేసి తీసుకొనివచ్చి జైల్లో పెట్టారు వారిలో స్థానికి రై

నల్లగొండ వరంగలు జిల్లాల్లో భీకరక్షామం

రామన్నపేట తాలుకానుండి ప్రజల వలస

పంటలు పోయినా బలవంతాన శిస్తువసూళ్లు! పోలీసుల లంచాలవేట: ప్రభుత్వమౌనం

(మా విలేఖరి)

హైద్రాబాదు, జులై 9

నల్లగొండ, వరంగలు, జిల్లాలలో కరువు నానాటికి తీవ్రంగా వ్యాపిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రజలకు తిండి,పశువులకు మేత లభ్యం కావడంలేదు. దీనికి తోడు వర్షాలు ఎగవేయడంవల్ల వ్యవసాయానికి నీరు లేకపోవడం అటుంచి ప్రజలకు త్రాగుటకుకూడా నీరు దొరకనట్లు అక్కడక్కడనుంచి సమాచారం చేరుకోంది ఈదుర్భర పరిస్థితులను ప్రభుత్వం ఉపేక్షాభావం మరీ ఇనుమడింప జేస్తోంది.

రామన్నపేట తాలూకాలో గత సంవత్సరమే వర్షాలు లేనందువల్ల పంట లేమీ పండలేదు ఈ విషయం ప్రభుత్వానికి కూడా తెలుసు అయినా లెవీ మాఫీలు యివ్వాలని, పంటలు తలపుమాలు చేయాలని ప్రతి గ్రామం నుంచి పెట్టుకొన్న మహజర్లు, విజ్ఞాపనలు బుట్టదాఖలు అయాయి పత్రికల ద్వారా జరిగిన విన్నపాలు పెడచెవిన పెట్టబడ్డాయి.

నిర్బంధ లెవీ

ఈ స్థితిలోకూడా ప్రభుత్వం నిర్బంధంగా లెవీ వసూలు చేసింది పేద, మధ్యతరగతి రైతులు ఈ నిర్బంధానికి తట్టుకొనలేక పశువులనమ్మి గింజలకొని లెవీ చెల్లించారు. ఈ తాకిడి కొన్ని ప్రాంతాలలో ధనిక రైతులకుకూడా తగిలింది

ఈ తాలూకాలో చౌకడిపోలు కూడా సరిగాలేవు ఇప్పటికి మూడు నెలలనుంచీ మట్టే, మంగళసూత్రం తెగనమ్ముకొని ప్రజలుబ్లాకుమార్కెట్లో గింజలు కొని తిని బ్రతికారు.

అడ్డగూడూరు, మోతుకూరు రివెన్యూ సర్కిల్‌లోని ప్రజలు, ముఖ్యముగా వ్యవసాయకూలీలు హరిజనులు రెండు మూడు రోజులకొక పూట మాత్రం తిండితినగల్గుతున్నారు. పశువులకు ఈతాకు మోదుగాకు కొంతకాలం మేపారుశాని అదికూడా ఇప్పుడు కానరావడంలేదు.

ఇలాగ దుక్కిటెద్దు, బక్క రైతు కాంగ్రెసు ప్రభుత్వ పుణ్యమా అని ఆకలికి అలమటించి అసువులర్పించే విషమపరిస్థితి ఏర్పడింది

వలసలు

ఈ స్థితిలోకూడా పటేలు పట్వారీలు శిస్తువసూళ్ళు మానడంలేదు సరికదా వాటికొరకు నానాహింసా మార్గాలను అవలంబిస్తున్నారు రకాలు కట్టనందుకు రైతులనుకొట్టి గ్రామాల్లో పోలీసులకు అప్పగించారు. కొన్ని గ్రామాల్లో బండలెత్తి వసూల్లుచేస్తున్నారు.

ఈ దుర్భరపరిస్థితికి తాళలేక ప్రజలు పెద్దపెట్టున వలసపోతున్నారు వేయి జనాభా, అంతకన్నా తక్కువ జనాభా గల గ్రామాలనుంచి వలసపోయినవారి సంఖ్య మచ్చుకు

తుర్కలశాపురంనుండి 100 మంది, బండకొత్తపల్లి 82, మాసాన్‌పల్లి 72, నూనెగూడెం 83, కంగాపురం 71, కూరెళ్ళ 68, దుప్పెల్లి 64, గుండాల 177, యిజిలాపురం 50.

ఇలాగే ఏగ్రామంనుండి చూచినా జనాభాలో నాల్గవవంతు ప్రజలు వలసపోతూన్నట్లు తేలుతోంది.

నీటికి కటకట

ప్రతిగ్రామంలోను చేదుబావులవద్ద పొడుగాటిక్యూలు సామాన్యదృశ్యమైపోయింది ఇలాగ గంటలపర్యంతం కాచుకొనికూర్చుంటే ఒక్కొక్కరికి రోజుకొక కుండెడునీరు దొరకడం గగనమౌతోంది.

ఇదే అదనుకొని పట్టేదార్లు కాలువదార్లపై మోయలేనిభారం మోపుతున్నారు. కాలు చెల్లించలేకపోతే భూములనుండి వెళ్ళగొడతామంటున్నారు.

వాన్లేక వ్యవసాయం మూలపడడంవల్ల గ్రామాల్లోనిరుద్యోగంఎక్కువైంది దానితోపాటు గింజలధరలుకూడ పెరిగిపోయాయి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళినా ఇంతవరకూ ఆలనా పాలనా లేదు.

గోరుచుట్టుపై రోకటిపోటు

ఇలాగ బ్రతకటమే బరువై ప్రజలు అల్లాడుతూంటే దీనికితోడుగా పోలీసుల స్వైరవిహారం, లంచాలవేటకూడా అధికమైంది. అడ్డగూడూరు పోలీసులు కట్టెలిమ్మని, బండ్లుకట్టమని, గింజలివ్వమని రైతులను పీడించుకుతింటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కంటపడ్డ కోడిపిల్ల దక్కడం కష్టంగావుంది

కొద్దిరోజుల క్రితం వీరు రాపాక గ్రామానికివచ్చి పట్వారీని, సేతుసింధీని కొట్టి బియ్యం, నెయ్యి, కోడిపిల్లలను తెప్పించుకొని తిన్నారు. ఆతర్వాత పట్వారీచేత బలవంతంగా రాజీనామా పత్రం రాయించుకొని ఈవిషయం ఎవరితోనైనా చెప్తే కాల్చిచంపేస్తామని బెదిరించాడు

ఇక గిర్దావర్లు (రివెన్యూ ఇనస్పెక్టర్లు) దౌర్జన్యంకూడా ఇందుకేమాత్రం తీసిపోవడంలేదు ఆత్మకూరు గిర్దావరు ఈ మధ్య పారుపల్లి పట్వారీని చెప్పులతో కొట్టారు. దొంగ లెక్కలురాసి, బకాయిలు సృష్టించి వసూలు చేయడం గిర్దావర్లందరికీ పరిపాటి అయింది.

నాగారం ప్రజల మహజరు

వర్షాలు లేక, చెరువు ఎండిపోవడంవల్ల పంటలన్నీ మాడిపోయాయని, పశువులకు గ్రాసంలేక, ప్రజలకు తిండిలేక డొక్కలెండుకు పోతున్నాయని గ్రామ జనాభాలో మూడు వంతులు వారం పదిరోజులనుండి పస్తుంటున్నారని, నాగారం గ్రామప్రజలు తాసిల్దారుకు ఒక మహజరు పంపుకొన్నారు గంజికేంద్రాలు, చౌకడిపోలు స్థాపించాలని, నీటి వనరులకు అనుమతిచ్చి ప్రజలకు పనులు కల్పించాలని, తక్కావీరుణాలివ్వాలని వీరుకోరారు. కాని ఇదంతా చివిటివానిముందు శంఖమూదినట్లు అయింది

సూర్యాపేట

సూర్యాపేట తాలూకాలోని రావులపల్లి గ్రామసమీపంలో ఒక నదికి చిన్నకాల్వ త్రివ్వబడివుంది ఆ నీరును ఆకట్టుటకు గాల్కొంట మత్తడిని ఒక ఆనకట్టకట్టారు అది మూడు సంవత్సరాల క్రితం కురిసిన వానలకు తెగిపోయింది ఇంతవరకూ దానిని ప్రభుత్వం బాగుచేయించలేదు. ఫలితంగా ఆ ప్రాంతాలలో నీరులేక కరువు వ్యాపించింది

జనగామతాలూకా

ఇలాగే జనగామాతాలూకా పరిస్థితి కూడా చాలా విషమంగా వుంది బావులలో చెరువులలో నీరు యింకిపోయింది

ఈ తాలూకాలో అధిక భాగం వ్యవసాయం, వర్షాధారంపైన జరుగుతుంది నాసైదు పెద్దచెరువులున్నాయికాని అవి రెండు సంవత్సరాలనాడు కురిసిన వర్షాలకు కట్టలకు గండ్లు పడ్డాయి. వాటిని ప్రభుత్వం యింతవరకూ బాగుచేయించలేదు.

ఆహార పరిస్థితిపైన రైతుసంఘం లోగడ జిల్లాకలెక్టరుకు పెద్ద మెమొరాండం సమర్పించింది. ప్రభుత్వం తక్షణం చౌకడిపోలు తెరిచి ప్రజలకు గింజ లందించకపోతే ఆకలి చావులు తప్పవని హెచ్చరించడం జరిగింది ఇలాగఎన్నోమహజర్లు ఇవ్వగా కొనుకు 56 గ్రామాలకు 15 చౌకడిపోలు తెరిచింది ప్రభుత్వం ఈ నామమాత్రపు డిపోలలో ఒక వారంగింజలు దొరుకుతే మరొకవారం వుండేవిగావు అవి కూడా ఒక నెలనుండి మూసివేయడం జరిగింది.

ఈ నాడు ప్రతి గ్రామంలోనూ నూటికి 75 మంది తిండిలేక అల్లాడుతున్నారు పేద, మధ్యతరగతి రైతులు వ్యవసాయకూలీలు ఈ క్షామానికి ప్రభావ కబళితులౌతున్నారు. తిండి గింజలకొరకు తాసిల్దారుకు ఎన్ని అర్జీలు పెట్టినా ఫలితం కానరావడంలేదు.

పంటలు

అసలీ తాలూకాలో సరైన వర్షం కురిసి సంవత్సరం దాటింది. లోగడ పండిన కొద్దిపంట విత్తనాలకు, సర్కారు లెవీకి సరిపోయింది. కొన్ని గ్రామాల్లో సగం పంట పండితే, 100 గ్రామాల్లో అసలే పండలేదు. ఈ ఏడు రోహిణీ కార్తెలో కొద్దిగా వర్షాలు పడ్డాయి. అది చూసి కొంతమంది విత్తనాలు చల్లారు. అయితే పదును చాలక కొన్నిచోట్ల అసలే మొలవక పోవడం, మొలచినచోట మొలకలు మాడిపోవడం జరిగింది

పశుగ్రాసం

పశువులకు మూడుమాసాలనుండి గ్రాసం అసలు దొరకడం లేదు పొరుగు తాలూకాల్లో వరికడ్డి మోపు ఒకటికి 8 రూపాయలనుండి 5 రూపాయలకుకూడా అమ్ముతున్నారు ఒక్క మోపు పశువుకు రోజంతా కూడా చాలదు. ఈ స్థితిలో ఒక్క జనగామలో 20 పశువులు చనిపోయినాయి. పరిసర గ్రామాల్లో రోజుకు అయిదారు పశువులు మరణిస్తూన్నట్లు వార్తలు వస్తున్నాయి ఇకి ఆకలి చావులుకూడా లేపోమాపో ప్రారంభమయ్యే పరిస్థితులున్నాయి

చౌకడిపోలు - గంజికేంద్రాలు

తాలూకా అంతటా చౌకడిపోలు తెరవాలని, పేదలకు, వ్యవసాయ కూలీలకు గ్రెయిన్ బేంకుల ద్వారా గింజలు అప్పుగా ఇవ్వాలని ప్రజలంతా కోరుతున్నారు

తక్షణచర్యలు

ఈ ప్రాంతాలను రెండవ రాయలసీమగా మారకుండా వుండాలంటే ఈ క్రింది పనులను ప్రభుత్వం తక్షణం నెరవేర్చాలని ప్రజలు కోరుతున్నారు.

తక్షణం ఈ ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి, నివారణ పనులు ప్రారంభించాలి.

గంజికేంద్రాలు, చౌకడిపోలు స్థాపించాలి

రైతులకు విత్తనాలు, తకావీరుణాలు మంజూరు చేయాలి.

త్రాగు నీటికి బావులు, వ్యవసాయానికి నీటివసతులు కల్పించాలి.

ఈ సమస్యలను అధికార్ల దృష్టికి కొనిపోయినా ఇంతవరకు ఫలితంకలుగలేదు. కాబట్టి ప్రజలు శాసనసభ్యులు ఈ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

గంజికేంద్రాలు స్థాపించి, లంబాడీలకు, హరిజనులకు గడ్డి సబ్సిడీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఈ తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించడానికి బదులు రకాలు లెవీల బలవంతాన వసూలుచేయడం, అవి చెల్లించకపోతే పశువులను జప్తు చేసి వేలం వేయించడం జరుగుతోంది ఈ అక్రమాన్ని ఆపి వెంటనే ఈ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు

కూలీలకు పనులు చూపించాలని, విసునూరి రామచంద్రారెడ్డి, పూనుకూలి రాఘవరావు, కడారి సోదరులు, వీరంటి ప్రతాపరెడ్డి, పాలకుర్తి వీరారెడ్డి, నారసింహారెడ్డి వగైరా పెద్ద దొరలవద్ద నిల్వవున్న వందలాది పుట్ల గింజలను బైటపెట్టి ప్రజలకిందించాలని కోరుతున్నారు పేదలకు జీవన భృతి యివ్వాలని కూడా కోరుతున్నారు.

ఖమ్మం ప్రజల కలవరం

ఖమ్మం తాలూకాలో ఇంతవరకూ పెద్ద వర్షాలు పడలేదు పడిన కొద్ది వర్షానికి శనగ, పెసర, సజ్జలుపేరాయి కాని ఇవి ఇప్పుడు పదునెండిపోవడంవల్ల మొలకులు మాడిపోతున్నాయి. నారు మళ్ళలో చల్లిన వడ్లు మొలకనేలేదు.

పశువులకు గడ్డిలేదు, నీటికి కూడా యిబ్బందిగావుంది గింజల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రజల కొనుగోలుశక్తి పడిపోయింది. ఇది కరువుకు సూచనేమోనని ప్రజలంతా కలవరపడుతున్నారు. ప్రభుత్వ సహాయం కొరకు ఆందోళన చేస్తున్నారు.

మానుకోట

మానుకోట తాలూకాలో కూడా వర్షాలు లేనందున విత్తనాలు ఇంతవరకూ పడలేదు వేసినచోట్ల మొలకలెండిపోయాయి. ఇక్కడ ముఖ్యమైన పంట తరగుదలను కనిపెట్టి భూస్వాములు ధాన్యం ధర విపరీతంగా పెంచారు కుంకెడు వడ్లు (22 శేర్లు) పదిరూపాయిలు. కుంకెడు జొన్నలు 12 రూపాయిలకు అమ్ముతున్నారు.

జెమండ్లపల్లి, రెడ్యాల, కొల్లాపురం, బొద్దుగొండ, మల్లనగూడెం, అప్పరాజుపల్లె, గోవిందాపురం, భేరివాడ, నడివాడ వగైరా ప్రాంతాల్లో పేద రైతులు, వ్యవసాయకూలీలు గోవింద గడ్డలు, అడవిచిన్నగడ్డలు, ఆకులలంతిని బ్రతుకుతున్నారు వీటివల్ల విష జ్వరాలు సోకుతున్నాయి. దీనితోడు మిలిటరీ క్యాంపులలో పెట్టికి నిర్బంధం ఒకటి పిల్ల దేశముఖుల హడావుడి చెప్పనలవికాకుండావుంది. పోలీసులతో ప్రజలను కొట్టించడం, తుపాకులుచూపి పెట్టి చేయించుకొనడం స్త్రీలను చెరచడం వీరి నిత్య కృత్యాలైనాయి.

ఇలాగే అడవి ప్రాంతాలైన పాఖాల, ములుగు తాలూకాల్లో క్షామ పరిస్థితులు తీవ్రంగా వున్నట్లు వార్తలు వస్తున్నాయి. (వివరాలు ఆదివారము సంచికలో చూడండి సం॥) ప్రభుత్వ మింతవరకూ ఈ దుర్భర పరిస్థితుల నరికట్టడానికి చర్యలేమీ తీసుకొన్నట్లు కనబడదు.

ప్రజలంతా ఈ ప్రాంతం రెండవ రాయలసీమగా మారుతుందేమోనని భయపడుతున్నారు

కాంగ్రెసువారి దుడుకు

నల్లగొండ బహిరంగసభలో అల్లరి: పోలీసుల మౌనం

హైదరాబాదు, జులై 9

నల్లగొండ నగరంలో కాంగ్రెసు వారి అఘాయిత్యాలు మితిమీరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి రెండు రోజులక్రితం జనతంత్ర ఐక్యసంఘటన ఆధ్వర్యాన జరిగిన ఒక బహిరంగసభలో సుమారు 50 మంది కాంగ్రెస్సువారు నానా రభసా చేసినట్లు ఇక్కడికి సమాచారం చేరింది

ఆ రోజున శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, కట్కూరి రామచంద్రారెడ్డి గారలు ఉపన్యసిస్తారని ప్రజలు వేలాదిగా సభాస్థలానికి చేరారు. ఈ ప్రజాసమూహాన్ని చూచి, మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు టిక్కెటుపై పోటీచేసి ఓడిపోయిన డాక్టరు శంకరరావు, పి. డి యస్. ఆఫీసులపై దాడిచేయడంలో పేరుపొందిన పురుషోత్తం, రతన్‌లాల్, కాశీరాం మొదలగువారి నాయకత్వాన సుమారు 40 మంది "కాంగ్రెసు వాలంటీర్లు" కూడా సభాస్థలానికి వచ్చారు వేదికపైకి యినికరాళ్ళు రువ్వడం, అల్లరిచేయడం మొదలుపెట్టారు. వీరి అల్లరి చూసి మందలించవచ్చిన ప్రజలపైబడి కొట్టారు. ఈవిధంగా 40, 50 మందికి గాయాలు తగిలాయి

బాషు 'అనేయువకుని క్రిందపడవైచి బూటు కాళ్లతో త్రొక్కితే అతడు స్పృహతప్పి పడిపోయాడు

ఈ స్థితి చూసి ప్రజల్లో ఎంతో ఉద్రేకం పొంగింది కాని నాయకుల ఉత్తర్వు ననుసరించి ప్రశాంతంగా నిలిచారు ఇంతకీ ఈ గలభా జరిగే ప్రాంతానికి కొద్ది దూరంలోనే పోలీసు స్టేషను ఉన్నా, వారు తమకు పట్టనట్టుగానే కూర్చున్నారు

అదే రాత్రి శ్రీ రామచంద్రారెడ్డి గారు పరిస్థితి వివరించుటకు కలెక్టరు వద్దకు వెళ్లారు. కాని మాట్లాడుటకు వీలు లేకపోయింది జిల్లా పోలీసు అధికారి దృష్టికి తేవడం జరిగినా, వారు మౌనం వహించారు. అంటే యీ దౌర్యకు వెనుక అధికారుల ఆమోద ముద్ర, ప్రోత్సాహంకూడా వుండి వుంటుందని ప్రజలనుమానపడునిస్తున్నారు.

(వి. వి)

చిత్తూరుజిల్లాలో కృత్రిమ తమిళ ప్రచారం

పుంగనూరు, జులై 7

చిత్తూరుపట్నంలో నూటికి నూరు పాళ్ళు తెలుగు మాట్లాడుతారు కాని ఈమధ్య ఎందుచేతనో జిల్లాబోర్డువారు రోడ్డు పక్కనగల పల్లె గ్రామాలదగ్గర అరవములో పేర్లు వ్రాస్తున్నారు ఈ విధంగా ఇది ద్విభాషా ప్రాంతంగా ముద్రవేయుటకు ప్రయత్నమని అనుమానించ బడుతున్నది ఇది యిట్లుండగా ఉత్తరార్కాట్ జిల్లాలోని తెలుగువారికి ఎట్టి భాషా సౌకర్యాలు లేకపోవటం గమనించాలని జి శివన్నగారు వ్రాయుచున్నారు.

ఐక్య ఆహార కమిటీ

వరంగలు ట్రేడుయూనియన్ల పక్షాన

వరంగల్, జులై 9

నేడిక్కడ జరిగిన వివిధ ట్రేడు యూనియన్ల సంయుక్త సమావేశంలో ఒక వారం వరకు "ఆహారవారం" జరుపుటకు నిర్ణయించబడింది. ఈ సమావేశంలో వరంగలు గుమాస్తాల సంఘం, తోళ్ళ కార్మికసంఘం, బీడి కార్మిక సంఘం, మోటారు కార్మికసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తమతమ కార్యాలయాలలో ఒకొక్క రోజు సమ్మె చేయాలని, తమతమ వార్డులలో సంతకాలు చేయించి ప్రభుత్వానికి మహజర్లు పంపాలని కార్యక్రమం రూపొందించారు ఆఒంజాహిమిల్లులో ఇదివరకే నాలుగువేలకుపైగా సంతకాల సేకరణ జరిగింది పి డి యస్ పట్టణ కమిటీ కూడా సంతకాలు సేకరిస్తున్నది. (వి. వి)

కొండపర్తిలో బహిరంగ సభ

వరంగల్, జులై 8

వరంగల్ తాలూకా కొండపర్తిలో మొన్న తాలూకా రైతుసంఘ కార్యదర్శి ఎర్రజండా ఎగురవేసి బహిరంగ సభజరిపారు. సభకువేయిమంది ప్రజలు వచ్చారు. కొద్దిరోజులలోనే జరుగబోవు ఉపఎన్నికలలో వికృసంఘటన అభ్యర్థికే ఓటు యివ్వాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ప్రజలు రైతు సంఘం బలపరచే అభ్యర్థికే తమ ఓటు నిస్తామని శపథంచేశారు.

(వి. వి.)

సరసాలా సత్యాగ్రహమా?

వరంగల్ జులై 9

నిన్న సోషలిస్టుపార్టీ 8వ ఆహార సత్యాగ్రహంజట్టు అరెస్టు చేయబడింది సత్యాగ్రహులు వచ్చేవరకు గోదాము వద్ద పోలీసులు లేరట. గోదాము తలుపులు తెరచియే ఉన్నవట కాని గాంధీజీ సత్యాగ్రహ మార్గాన్ని అనుసరించే సోషలిస్టు మిత్రులు ఒక గింజైనా ముట్టుకోకుండా బయట నిలబడ్డారు.

వరంగల్ జిల్లా సోషలిస్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ పి నరసింగరావు పోలీసు అధికారుల వద్దకువెళ్ళి పోలీసు దళాన్ని తీసుకువచ్చారు. పోలీసు లారీ నుండి కార్యదర్శి దిగగానే చూచి ప్రజలంతా విస్తుపోయారు.

సోషలిస్టుపార్టీ ఆహారం కొరకు పోరాటం చేస్తున్నదా? లేక ప్రభుత్వంతో సరసాలాడు తున్నదా! అని వరంగల్ ప్రజలు అనుకుంటున్నారు

(వి వి.)

తెలంగాణాలో పర్యటనకు ఆంధ్ర యువకుల ఉత్సాహం

విజయవాడ, జులై 9

తెలంగాణా పర్యటనకు ఆంధ్ర యువజన ఫెడరేషను జులై 15 న రాయబారవర్గం బయలుదేరు తుందని ప్రకటించగానే నలుమూలల నుండి "మేమంటే మేము" అని ఉత్సాహపడుతూ యువజన ఫెడరేషన్ కార్యాలయానికి వార్తలు వస్తున్నాయి. కనుమూరు యువజన కన్వెన్షన్‌లో పదిమంది ఇదివరకే పేర్లిచ్చారు గత రెండు మూడు రోజులలో మరొక పదిమంది యువజనకార్యకర్తలు తాము వస్తామని వ్రాశారు వీరుతమగ్రామాలలో తెలంగాణా పరిస్థితులు వివరించుతూ ప్రచారం చేస్తున్నారుకూడా.

మా. వి

వర్తక గుమాస్తాల ఇక్కట్లు

మద్రాసు జులై 9,

వర్తక గుమస్తాల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వి సుబ్రహ్మణ్యంగారు, శ్రీ వి జి రావు ఎమ్ ఎస్. సి గారితో కలిపి వర్తక గుమస్తాల ఇబ్బందులను తెల్పుటకు కార్మికశాఖా మంత్రి వద్దకు నేడు రాయబారం వెళ్ళారు ప్యారీకంపెనీ కేసులో ఈమధ్య సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టాన్ని సవరించాలనీ, వ్యాపార సంస్థల్లో పనిచేసే డ్రైవర్లకు, రవాణా కార్మికులకుకూడా చట్టం అనువర్తింప చేయాలని, ప్యారీకంపెనీకి కార్మికులకుమధ్యనున్న ప్రస్తుత వివాదాన్ని ట్రిబ్యునల్‌కు పంపాలని కోరాం. మంత్రిగారు సావధానంగా విని తగుతగుచర్య తీసుకుంటామని అన్నా

తెనాలి కాలేజీలో లెక్చరర్ల తొలగింపు

రాజకీయ పక్షపాతాలు కారణమా?

తెనాలి, జులై 8

తెనాలి కాలేజీ స్థాపించబడినప్పటి నుండి అస్తవ్యస్తంగానే ఉంది. నిరుడు ఇద్దరు లెక్చరర్లు ప్రిన్సిపాల్ నిరంకుశ వైఖరికి నిరసనగా రాజీనామా చేసి వెళ్లిపోయారు ఈ సంవత్సరం హిస్టరీ, తెలుగు, హిందీలెక్చరర్లనుమరొకఇంగ్లీషు ట్యూటరును కారణాలు చెప్పకుండా తొలగించారు. లెక్కల లెక్చరర్ ఈ అరాచక పరిస్థితికి నిరసనగా రాజీనామా యిచ్చి వెళ్ళిపోయారు ఫీజికల్ ఇన్‌స్ట్రక్టరు కామర్సు లెక్చరర్ వెళ్ళిపోవటానికి సిద్ధంగా వున్నారు. హిస్టరీ లెక్చరర్‌గావున్న శ్రీ కొడాలి దామోదరయ్య ఎం ఎ ఎల్ ఎల్. బి చరిత్ర పరిశోధకులుగా ప్రసిద్ధి పొందిన వారు వీరు అకారణంగా తొలగించబడ్డారు ప్రస్తుతం వారు ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషను ఉపాధ్యక్షులు కమ్యూనిస్టులు గూడా పనిచేస్తున్న 'ఉపాధ్యాయ ఫెడరేషనుతో వీరు సంబంధము కల్గివుండుట, అడ్‌హాక్ కమిటీ కార్యదర్శి, సోషలిస్టు అయిన శ్రీ వన్నపనేని వెంకట్రావుగారికి రుచింపక పోవుటే వీరిని తొలగించటానికి కారణమని కమిటీ సభ్యులు అక్కడక్కడ అంటున్నారు. తనపై ఏమైనా నేరాలుంటే బహిరంగసభలో రుజువు చెయ్యమని దామోదరయ్యగారు కమిటీని సవాలు చేస్తున్నారు.

ఈ సోషలిస్టు ప్రముఖుడే కాలేజీలోని ఒక లెక్చరరును తెల్లారేసరికి సోషలిస్టుగా మార్చి చిత్తూరు జిల్లాలో తమపార్టీ అభ్యర్థిగా పార మెంటుకు పోటీచేయించాడు ఈ మూడు నెలలు శంకరరెడ్డిగారికి సెలవు యిప్పించారు వెంకట్రావుగారు. కాలేజీ విద్యార్థుల నుండి ఉపాధ్యాయులనుండి సోషలిస్టు పార్టీకి కాలేజీ సమాస్థాలచే నిధికూడా వసూలు చేయించారు ఈ విధంగా ఒక విద్యాలయంలో పార్టీ రాజకీయాలు ప్రవేశ పెట్టినందుకు శ్రీ వెంకట్రావుగారి యెడల విద్యార్థులు నిరసన తెల్పారు ప్రజల్లోకూడా కాలేజీ వ్యవహారాల యెడల చాల ఉదాసీనత ఏర్పడింది వెంకట్రావుగారు తమ పాక్షిక విధానాన్ని, అపుచేస్తేతప్ప, తెనాలి కాలేజీపరువుప్రతిష్టలు నిలబడవని ప్రజలు అనుకుంటున్నారు.

విద్యార్థుల నిరసన

తన సామర్థ్యంతో చూపకుండగనే విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నహిస్టరీ లెక్చరర్ శ్రీ కొడాలి దామోదరయ్యగారిని కారణాలు తీసివేసినందుకు 86 మంది హిస్టరీ తరగతి విద్యార్థులు నిరసన తెల్పగూ, వెంటనే వారిని యథాస్థానంలో వెయ్యాలని కోరారు. యూనివర్సిటీ అధికారులు జోక్యం కలుగజేసుకోవాలని కోరారు. అని గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషను కార్యదర్శి సి. జగన్నాథంగారు వ్రాస్తున్నారు (మా. వి)

బీదవిద్యార్థి, విద్యార్థినులకు ఉచిత వసతులు

చీరాల, జులై 5

గుంటూరు జిల్లాలో చీరాల పట్టణంలో శ్రీ పరమేశ్వరన్ బాలికా వసతి గృహములు జులై 2 వ తేదీనుండి తెరువబడినవి. హరిజన, ఎరుకల, ఏనాది, రెడ్డి, లంబాడీ, నాయీబ్రాహ్మణ, రజక, ఉప్పర, కాపులు మొ॥ వర్ణముల బాలబాలికలకు కాలేజీ హైస్కూలు, ప్రాథమిక విద్యల నభ్యసించుటకు ఉచితభోజన వసతులను కల్పించి చేర్చుకొనుటకు ఏర్పాట్లు చేయడమైనది పై వసతి గృహములో చేరగోరువారు, టి ప్రభావతిదేవి, కార్యదర్శిని, పరమేశ్వరన్ వసతి గృహములు, వామకృష్ణాపురం, చీరాల గుంటూరుజిల్లా అని వ్రాయాలి జులై 15 లోగా దరఖాస్తులు పంపుకోవాలి అని కరస్పాండెంట్ టి అల్లమప్రభ వ్రాస్తున్నారు.

సభలు - సమావేశాలు

సత్తెనపల్లి తాలూకా యువజన వర్కర్ల సమావేశం ది 15-7-52 మంగళవారం ఉదయం 10 గంటలకు నాన్నెపాడు గ్రామములో జరుగుతుంది. తాలూకాలో యువజన కార్యకర్తలందరు వచ్చి పై సమావేశములో పాల్గొన ప్రార్థన.

విద్యాలయాల్లోపట్లకొరత

సర్వత్రా విద్యార్థుల నెదుర్కొంటున్న సమస్య

సామర్లకోట, జులై 6

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కన్వెన్షన్ శ్రీ పాయపూడి వెంకట్రావు అధ్యక్షతన క్రింద జులై 5 వ తేదీన కాకినాడలో జరిగెను సభకు 32 మంది ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని చర్చించారు. రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ తల్లాప్రగడ సత్యనారాయణ కన్వెన్షన్‌లో పాల్గొన్నారు. సభలో యీ దిగువ తీర్మానాలు గావించబడెను

తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి తెలంగాణాలో పోలీసులచే కాల్చి చంపబడిన అమరవీరుడు తోరాటి లక్ష్మణమూర్తికి యితర వీరులకు జోహారులర్పించబడెను.

ఈ సంవత్సరానికి నిర్ణయించే బడ్జెటునందు విద్యాభివృద్ధికి ఎక్కువ మొత్తాలను కేటాయించవలసిందిగా ఒత్తిడి తీసుకురమ్మని ఎం యల్. ఏ లనందరనూ కోరుతున్నారు

కాలేజీ హైస్కూళ్ళలో సేకరిస్తున్నటువంటి విపరీత జీతభుత్వారాన్ని తగ్గించి ఉచిత నిర్బంధప్రాథమిక విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి సామాన్య ప్రజలందరి అందుబాటులోనికి విద్యాప్రవాహాన్ని తీసుకుపోవాలని యీ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

దేశంలో అనేక ప్రాజెక్టులుకట్టి వ్యవసాయాభివృద్ధి చేయవలసిన పరిస్థితుల్లో ఆంధ్రదేశంలోవున్న యింజనీరింగు కళాశాలలో సీట్లకొరత సాకుతో ఉత్సాహపూరితులైన ఎంతోమంది విద్యార్థులను పంపివేయుచర్యను నిరసిస్తూ వెంటనే సీట్లను హెచ్చుచేయవలసిందిగా హెచ్చరించడమైనది.

అదే విధంగా కాకినాడలోవున్న పాలిటెక్నిక్ స్కూలులో కూడా సీట్లను రెట్టింపుచేస్తూ కోనసీమ విద్యార్థులకు ఉపయోగపడేటట్లు అమలాపురంలో మరొక పాలిటెక్నిక్ స్కూలును స్థాపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

జిల్లాలో వున్న హైస్కూళ్ళకు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగావుంది. ఈ కారణంచేత ఇదివరకు వున్న ఉపాధ్యాయుల మీద అదనపు పని రుద్దబడుతుంది దీనివల్ల ఉపాధ్యాయుల బోధనాశక్తి సన్నగిలుతుంది కాబట్టి వెంటనే అవసరమైనంతమందిని నియమించమని కోరడమైనది.

కొత్తగాపెట్టిన హైస్కూళ్ళకు అవసరమైన బిల్డింగులను వెంటనే కట్టించాలి. టిఫిన్ షెడ్డులు, సైకిల్ షెడ్డులు నిర్మిస్తూ లేబరేటరీ సౌకర్యాలను కల్పించాలి బోధనా పరికరాలను సరఫరా చేస్తూ కో-ఆపరేటివు స్టోర్సుల ద్వారా విద్యార్థులకు కావలసిన పుస్తకములు వగైరా సామగ్రులు అందుబాటులో వుండునట్లు చేయాలి.

కాలేజీల్లో చేయటకు పరీక్షా ఫలితాల కాలహరణం మూలంగా ఎంతో యిబ్బందిగా వుండుటవలన ఫలితాలను వీలయినంత త్వరగా ప్రకటించవలసిందిగా యస్. యస్ యల్ సి. బోర్డువారిని ఈ సభవారు అభ్యర్థిస్తున్నారు పత్రికలలో ఫలితాలతోపాటు రిజిస్టర్లు పంపించాలి ఏ పద్ధతుల ప్రకారం స్యాయిచేస్తున్నారో ప్రకటించాలి

కాలేజీ హాస్టల్స్‌లో సీట్లను అభివృద్ధిపరచాలి

హరిజనులు, ఆదివాసులు, యితర వెనుకబడినజాతుల హాస్టళ్ళకు ప్రభుత్వ గ్రాంటులను పెంచాలి గ్రాంటులేని వాటికి వెంటనే మంజూరుచేయాలి ఈ హాస్టళ్ళను నడుపుకునే వ్యవహారాల్లో యితరుల జోక్యాన్ని తొలగించి విద్యార్థులకే ఆ బాధ్యతను యివ్వాలి

నందికొండ, పిఠాపురం ప్రాజెక్టులు నిర్మించాలనీ, క్రిమి యుద్ధనేరస్థులను విచారించాలని, ఉస్మానియావిశ్వవిద్యాలయాన్ని ప్రజాభిమతానికి విరుద్ధంగా హిందీ విశ్వ విద్యాలయంగా మార్చుతున్నందుకు నిరసించుతూనూ తీర్మానించబడింది

జోహార్లు

శ్రీయుత తిరారి సముద్రాలు అనకాపల్లి తాలూకా పాపయ్య పాలెంలో ఏడెనిమిది సం॥ నుండి రైతుసంఘముల్లో పనిచేస్తూ, దారిద్ర్యంలో అనారోగ్యంతో పోరాడుతూ చివరకు మరణించారు అకాలమరణం పొందిన వీరికి రైతుసంఘం తమ తరపున జోహారు చెప్తున్నారు

రాజమండ్రి సరిఘటన

శ్రీ ప్రభాకర చౌదరి విచారణ

రాజమండ్రి, జులై 10

రాజమండ్రిలో చిట్టిగో

కుప్ప తెప్పలుగా వాలంటీర్ల అరెస్టు

దక్షిణాఫ్రికన్ ప్రజోద్యమ తీవ్రత

పోర్ట్ ఎలిజబెత్, జులై 10

జాతి వివక్షణా చట్టాన్ని వుల్లంఘించినందుకు అరెస్టు చేయబడిన 30 మంది ఆఫ్రికన్లను విచారణకు కోర్టులో ఈ రోజున హాజరుపెట్టారు కోర్టు బయట 4000 మంది యూరపియన్ సేవకులు భజనచేస్తూ, ముద్దాయిలకు రక్షణ కలిగించవలసిందిగా ప్రార్థనలు సలిపారు

న్యూ బ్రైటన్ రైల్వే స్టేషనువద్ద, పోస్టాఫీసువద్ద, యూరపియన్లకు నిర్దేశించబడిన ద్వారాలగుండా ప్రవేశించినందుకు 88 మంది స్త్రీ పురుషులను పోలీసులు ఈరోజు అరెస్టుచేశారు వీరంతా ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు ఆదేశానుసారం ఆకుపచ్చ, పసుపుపచ్చ పలుపురంగు గల దుస్తులు ధరించారు ఇంత వరకు మొత్తం అరెస్టులు 203

ఇది ఇలా వుండగా, కోర్టులో విచారణ ప్రారంభమైంది ముద్దాయిలందరూ తాము నేరంచేసినట్లు అంగీకరించారు తాము బుద్ధిపూర్వకంగా శాసనోల్లంఘనం చేశామని వారు వాదించారు వీరిలో ముఖ్యునికి, 10 పౌన్లు, మిగతా వారందరికీ, 6 పౌన్లు చొప్పున అపరాధం చెల్లించవలసిందిగా మేజస్ట్రేటుతీర్పుచెప్పాడు. డబ్బు చెల్లించ నిరాకరించినందుకు అందరికి 2 నెలలకుండి 3 నెలలవరకు శిక్ష విధించి, జైలుకు పంపటం జరిందింది

బుద్ధిపూర్వకంగా చట్టాలను వుల్లంఘించిన వీరిని తీవ్రంగా శిక్షించాలని ప్రభుత్వ ప్లీడరు వాదించాడు తన బాధ్యత తనకు తెలుసునని మేజస్ట్రేటు సమాధానమిచ్చాడు

కిర్ఫ్యూ ఆనంతరం, వీధిలోతిరుగుతున్న నేరంపై, 25 గురిని 9 వ తేది రాత్రి అరెస్టుచేసి ఈ రోజు జోహాన్స్‌బర్గ్ కోర్టులో పోలీసులు హాజరుపెట్టారు కోర్టువారందరినీ, జులై 24 వరకు జైలులో రిమాండుచేసింది

ట్రాన్సువాల్ ఆఫ్రికన్ కాంగ్రెసు కార్యదర్శివై, రాష్ట్రంవెలుపల నివసించవలసిందిగా గతంలో చేసిన ఆజ్ఞను ప్రభుత్వం ఉపసంహరించింది. ఇలాంటి నోటీసులన్నిటిని ప్రభుత్వం రద్దుచేసింది

జోహాన్స్‌బర్గ్ శివార్లలోని దక్షిణ న్యూక్లేర్ పట్టణం బర్మూటో తెగనుండి, వారి దౌర్జన్య చర్యల ఫలితంగా లేచి వచ్చి, రెనీస్కేర్ అనే బహిరంగ స్థలంలో వందలకొలది ఆఫ్రికన్ కుటుంబాలు, చెట్లక్రింద పుట్టలక్రింద తలదాచుకుని జీవిస్తున్నాయి విపరీతమైన చలిగాలికి, రాత్రిళ్లు నిద్రలేక, ఏదో విధంగా రోజులు వెళ్లబుస్తున్న వీరందరినీ వెంటనే ఆ ప్రదేశంనుండి ఖాళీ చేయవలసిందిగా జోహానీస్‌బర్గ్ మున్సిపాలిటీ ఆజ్ఞాపించింది. వీరి వునికి ప్రజారోగ్యానికి భంగకరమట

ఈ ఆజ్ఞకు వ్యతిరేకంగా ఆఫ్రికన్లు, సుప్రీంకోర్టులో పెట్టుకున్న పిటీషను ఫలితంగా, మునిసిపాలిటీ ఉత్తరువును కోర్టువారు తాత్కాలికంగా ఆపు చేసారు

మత, సాంఘిక సమావేశాలకు మాత్రమే హాజరు కావలసిందిగా సామ్‌ఖాను అను కమ్యూనిస్టు మునిసిపల్ సభ్యునికి ప్రభుత్వం ఆజ్ఞాపించింది ఈ ఆజ్ఞను వుల్లంఘించి, మునిసిపల్ సమావేశానికి హాజరై నందుకుగాను సామ్‌ఖాన్ అరెస్టుచేయబడ్డాడు

తాను నేరం చేయలేదంటూ ఆయన కోర్టులో వాదించాడు. జడ్జీ తీర్పు ఇంకా వెలువడలేదు.

"కొరియా రంగంనుండి బ్రిటను తప్పుకోదు"

యుద్ధోన్మాది చర్చిల్ ప్రకటన

లండన్, జులై 10

పార్లమెంటులో లేబరు సభ్యుడు హాగ్స్ మాట్లాడుతూ, కొరియా సమస్యా పరిష్కారానికి మరొక ఆఖరు ప్రయత్నం చేయవలసిందిగా చర్చిలును కోరాడు. దానికి చర్చిల్ ఈ క్రింది సమాధానం ఇచ్చాడు.

కొరియాలో, శాంతి స్థాపించబడవలెనే బ్రిటిషు ప్రభుత్వము గాఢంగా వాంఛిస్తున్నది అంతకంటె సంతోషకరమైంది మరొకటి లేదు

కాని మన మిత్రులైన అమెరికన్లు మనకంటె 10 రెట్లు, 20 రెట్లు బరువు మోస్తున్నారని మరచిపోరాదు ఈ పరిస్థితిలో కొరియా యుద్ధంనుండి ఏదోవిధంగా తప్పుకుందామని బ్రిటను ప్రయత్నించడం మిత్రద్రోహమౌతుంది బ్రిటిషు ప్రయోజనాలకుకూడా అది వ్యతిరేకం దేశంలోనున్న రెండు పెద్ద పార్టీలైన కన్సర్వేటివు, లేబరుపార్టీలు రెండూ అంగీకరించిన విధానాన్ని నా ప్రభుత్వం అవలంబిస్తున్నది. మనమేదో సేరంచేసినట్లుశాంతికొరకుదేవురించటం నాకిష్టంలేదు మన శత్రువులే ముందు యుద్ధం ప్రారంభించాలి మనంకాదు" అంటూ ఆవేశంతో సమాధానం చెప్పాడు.

దక్షిణ కొరియన్ రాజ్యాంగంలో ఒరిగిన మార్పులకు తాను సంతోషిస్తున్నానని సిల్విన్ లాయిడ్ అను మరొక మంత్రి అన్నాడు

నిర్దిష్టప్రతిపాదనలను చర్చించలేదు

శ్రీ కృష్ణమీనన్ వివరణ

లండన్, జులై 10

భారతదేశంనుండి శ్రీ వి కె కృష్ణమీనన్ ఈరోజు తిరిగివచ్చాడు. రేపు సోమవారం హైమిషనరు పదవినుండి మీనన్ విరమిస్తున్నాడు

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఇలా అన్నాడు నేను భారతదేశం మామూలుగా వెళ్ళివచ్చాను అక్కడ వుండగా, పండిట్ నెహ్రూతోను, సర్దార్ ఫణిక్కర్‌తోను అనేక విషయాలు చర్చించాను. కొరియావిషయం గూడా మేము చర్చించాము అయితే ఒక స్పష్టమైన ప్రతిపాదనలు గాని, మధ్యవర్తిత్వ విషయంగాని, మేము చర్చించలేదు. కనుక తన భారతదేశ ప్రయాణం ప్రత్యేక ప్రాముఖ్యత లేదన్నాడు.

పదవీ విరమణానంతరం భారతదేశం తిరిగి వెళ్ళేందుకు తానింకా ఎటువంటి ఏర్పాట్లు చేసుకోలేదని కూడా అన్నాడు.

మీ ప్రకటనలకు
ప్రధాన సాధనం
విశాలాంధ్ర

Edited, Printed & Published by
Katragadda Rajagopala Rao
at Swatantra Art Printers,
of Swatantra Concerns Ltd,
Buckinghampet, Vijayawada 2

పోర్చుగల్ వలస ప్రాంతాలు సుఖంగా వున్నయట

విదేశవ్యవహారాల మంత్రి బుకాయింపు

సాన్‌ఫ్రాన్సిస్కో, జులై 11

పోర్చుగల్ దేశం అన్నిసమస్యలనూ పరిష్కరించింది. దూరప్రాచ్యంలోని పోర్చుగీస్ వలసదేశాలలో ప్రజలు హాయిగా, శాంతంగా జీవిస్తున్నారు స్వాతంత్ర్యం కావాలని వారుఅడగటమే లేదు అని పోర్చుగీస్ విదేశాంగ మంత్రి, కమాండర్ రొడ్రిగూజీ, ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పాడు.

పోర్చుగల్‌లో నియంతృత్వం లేదా అన్నప్రశ్నకు సమాధానంగా, అలాంటి దేమీ లేదన్నాడు. మా దేశంలో అంతా స్వతంత్రమే. దేశంలో జనాభా ఎక్కువై, చుట్టుప్రక్కల రాష్ట్రాలకు వలస వెళ్ళుతున్నారనుకోండి అది చాలా సామ్యవిషయం అంతా శాంతంగా జరిగిపోతున్నది అని ఈ ప్రబుద్ధుడు సమాధానమిచ్చాడు.

జర్మనీ అనైక్యతకు బాధ్యత రష్యాదట

పశ్చిమ రాజ్యాల సమాధానం

వాషింగ్టన్, జులై 11

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు జర్మనీ సమస్యపై రష్యాకు తమ సమాధానాన్ని అందచేసాయి.

వెంటనే అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరిపి జర్మనీ అంతటా ఎన్నికలకు అనువైన పరిస్థితులు వున్నవేమో విచారించేందుకు ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పశ్చిమ రాజ్యాలు సమాధాన మిచ్చాయి

జర్మనీ శాంతిసంధి, విశ్వ ప్రభుత్వ నిర్మాణం ఒకేసారి చర్చించాలని సోవియటు ప్రతిపాదన. దీన్ని నిరాకరిస్తూ జర్మనీ విచ్ఛిన్నతకు సోవియటుదే బాధ్యతఅంటూ పశ్చిమరాజ్యాలు సమాధాన మిచ్చాయి

రిడ్జివే - చర్చిలు సమావేశం

రక్షణ వ్యవహారాలపై సంభాషణలు

లండన్, జులై 10

క్రిమి ప్రయోగ ఆరోపణపూర్తిగా నిరాధారమని, అట్లాంటిక్ సేనాని రిడ్జివే పత్రికా విలేఖరులకు చెప్పాడు.

అదే విషయమై మరికొన్ని ప్రశ్నలను వేయటానికి 'డైలీ వర్కరు' విలేఖరి ప్రయత్నించగా, ఇతరులు గోల చేసి, అతనిని మాట్లాడనివ్వలేదు.

చర్చిల్, అలెగ్జాండర్, రిడ్జివే మొదలైనవారు సమావేశమై, మధ్య ప్రాచ్య, యూరపియన్ రక్షణ సమస్యలు చర్చించారు. యూరపియన్ సైనిక రక్షణ విషయమై తనకు కొన్ని స్పష్టమైన సూచనలున్నాయని సమావేశానంతరం రిడ్జివే అన్నాడు

ప్రపంచ రాజకీయాలలో మూడవ కూటమి

అవసరమని అజ్జంపాషా ప్రకటన

కైరో, జులై 10

అరబ్-ఆసియన్ రాజ్యాల కూటమి ప్రపంచ శాంతికి ఎంతో అవసరమని, రెండు ప్రధాన కూటములకు చెందకుండా ఇది వుండాలని, అరబ్ లీగ్ కార్యదర్శి అజ్జంపాషా, తెలియజేశాడు

రాబోవు అరబ్ లీగ్ కౌన్సిలు సమావేశ సందర్భంలో వివిధ మధ్య ప్రాచ్యదేశాల రాయబారులను అజ్జంపాషా కలుసుకుంటున్నాడు వివిధ మధ్య ప్రాచ్యదేశాలమధ్య చాలావరకు ఐక్యతను సాధించుటలో అరబ్ లీగు కృతకృత్యురాలైందని కూడా అజ్జంపాషా తెలియజేసాడు.

మంత్రిపదవికి ముసాదిక్ అంగీకారం

ప్రతిష్టంభన పరిష్కారం

టెహరాన్, జులై 10

గత అయిదురోజులుగా మంత్రివర్గ నిర్మాణంలో ఏర్పడిన ప్రతిష్టంభన ఈనాడు పరిష్కారమైంది. సెనేటు సభ్యులలో అధిక సంఖ్యాకులు తటస్థతను ప్రదర్శించుటవల్ల, ముసాదిక్ ప్రధానిపదవిని స్వీకరించటానికి ఇప్పటి వరకు సందేహిస్తూ వచ్చాడు. తటస్థవైఖరి వహలంబించిన ఆసభ్యులు ముసాదిక్‌ను కలుసుకుని, తాము ప్రధానికి వ్యతిరేకులము కామని, అతనిని బలపరుస్తామని తెలియజేశారు. మజ్లిస్‌నుండి వచ్చిన ప్రతినిధివర్గంకూడా ముసాదిక్ పదవిని స్వీకరించవలసిందిగా తిరిగి విజ్ఞప్తిచేసింది ప్యారాజు పా, కూడా వత్తిడిచేసాడు. అందరివద్దనుండి విజ్ఞప్తులు వచ్చిన ఫలితంగా. ప్రధాని పదవిని స్వీకరించటానికి నిశ్చయించాడు.

శాంతి సంభాషణలు సఫలమైతే ఒక గండం గడచినట్లే

నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్య

లండన్, జులై 11

కొరియా శాంతి సంభాషణలు ప్రారంభమై సంవత్సరం ముగిసింది ఒకవెంట్రుకు వాసి తప్పితే సంభాషణలు విఫలమైపోయేవి వైదేల మార్పిడి సమస్యపై రహస్య సంభాషణలు ఫలప్రదమైతే గొప్ప గండంగడిచి బైటపడినట్లు భావించవచ్చు.

పాకిస్తాన్‌కు గోధుమల కొరత

ప్రభుత్వంపట్ల ప్రజల అసంతృప్తి

కరాచీ, జులై 10

పాకిస్తాన్ ఆహారశాఖామంత్రి పిర్జాదా అబ్దుల్ సత్తార్ తన పదవికి రాజీనామా ఇవ్వాలని, జిన్నా అవామీ ముస్లింలీగు ఆధ్వర్యాన జరిగిన ఒక బహిరంగసభ డిమాండు చేసింది

అదనపు ధాన్యాన్ని పండిస్తున్న పాకిస్తాన్, ఈమంత్రిఆధ్వర్యాన మిగులు ప్రాంతంగా తయారై, కెనడా, ఆస్ట్రేలియాలనుండి ఆహారందిగుమతి చేసుకోవలసిన దుస్థితి ఏర్పడ్డది. ఈ సంవత్సరం 8 లక్షల టన్నుల గోధుమల కొరత ఏర్పడుతుందని, ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి

ఈ దుష్పరిపాలనకు బాధ్యుడైన అబ్దుల్ సత్తార్‌ను పదవినుండి తొలగించి ఆహారశాఖ వ్యవహారాలను పరిశీలించటానికి, ఫెడరల్ కోర్టు జడ్జీలతో కూడిన ఒక కమిషన్‌ను వేయాలని గూడా పైసభ తీర్మానించింది.

వృద్ధుల సంఖ్య హెచ్చి, యువకుల సంఖ్య తగ్గిన వైనం

బ్రిటిషు సమాజంలో వచ్చిన మార్పు

లండన్, జులై 11

గత ఏప్రిల్ నెలలో, బ్రిటన్ ఒనాభాను గురించిన రిపోర్టు తయారు చేయబడ్డది 1931తో, పోల్చి చూస్తే ఈ 20 సంవత్సరాలతో బ్రిటిషు సమాజంలో ఈ క్రింది మార్పులు వచ్చినట్లు ద్యోతకమౌతున్నది

యువకుల సంఖ్య తగ్గింది వృద్ధుల సంఖ్య హెచ్చింది బ్రిటిషు కుటుంబంలోని సభ్యుల సంఖ్య చాలా తగ్గింది అవివాహితుల సంఖ్య చాలా పెరిగింది ఇప్పటికే బ్రిటనులో అన్నిటికంటె ప్రధానమైంది చెప్పుల పరిశ్రమ

యాలూనదిపై దాడి శాంతికి దోహదమట

అమెరికన్ సేనాని ప్రలాపం

కయ్యానికి కాలుదువ్వే సైనిక ఎత్తులు

టోకియో, జులై 10

కొరియా శాంతి సంభాషణలు ప్రారంభమై నేటితో ఒక సంవత్సరం ముగిసింది 40 నిమిషాలసేపు రహస్య సమావేశం నేడు కూడా జరిగింది

యునైటెడ్ నేషన్సు రాయబార వర్గ నాయకుడు, జనరల్ నూక్లోస్, ప్రసంగిస్తూ రోజులలోనే ఈనాడు కూడా చర్చలు జరిపామన్నాడు. అతను ఇంకా ఈక్రింది విషయాలను తెలియజేశాడు.

ఇంతవరకూ జరిగిన చర్చలకంటె రహస్య చర్చలు ఎక్కువ ప్రయోజనకరంగా వున్నమాట వాస్తవమే. ఉత్తర కొరియన్ రాయబారులు, అనుభవజ్ఞులు తెలివితేటలు గలవారు. అయితే వారొక సూత్రానికి కట్టుబడ్డారు అన్నాడు. యాలూ నదీ బాంబింగు జరిగినమీదటనే ఉత్తర కొరియన్లు రహస్య సంభాషణలు కోరారంటూ జనరల్ నూక్లోస్ ఆహంభావముతో ప్రకటించాడు.

యునైటెడ్ నేషన్సు విలేఖరులు కలుసుకొని, ఉత్తరకొరియన్ సేనానాయకుడు జామ్‌ఇర్‌ను, స్వాంతత్వరికి సందేశమేమైనా వున్నదా అని అడుగగా ఏమీలేదని ప్రకటించాడు.

ఇది ఇలా వుండగా అమెరికన్ సేనాధ్యక్షుడిలో ఒక ప్రముఖమైన మార్పును, జనరల్ మార్క్‌క్లార్కు వెల్లడించాడు. అష్టమదళ సేనానాయకుడైన వాన్‌ఫ్లీటు బాధ్యతలను కొన్నితగ్గించి, అతన్ని పూర్తిగా యుద్ధరంగంపై కేంద్రీకరించవలసిందిగాను, యుద్ధరంగం వెనుకప్రాంతంలో వైదీలసమస్య, సస్లయి - మొదలైనవి చూడటానికి మేజర్ హెరిన్‌ను అనే ఒకనిని నియమించినట్లు క్లార్క్ తెలియజేశాడు. ఇందువలన యుద్ధనిర్వహణ విషయంలో వాన్‌ఫ్లీటు ఎక్కువ శ్రద్ధ వహించగలుగుతాడని క్లార్క్ తెలియజేశాడు.

150 మైళ్ళ యుద్ధరంగమంతటా నిన్న, ఇవాళ కొన్ని ఘటనలు జరుగుతూనే వున్నాయి. తూర్పు రంగంలో, అమెరికన్ కొరియన్ సేనలమధ్య తీవ్ర ఘర్షణ జరిగింది

నవచైనా ప్రభుత్వ స్వభావం

కేంద్ర కాంగ్రెసు పార్టీలో పణిక్కర్ వివరణ

న్యూఢిల్లీ, జులై 9

చైనాలో యిటీవలవరకు మన రాయబారిగావున్న సర్దారు కె యమ్ పణిక్కర్ యీవేళ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ విదేశాంగ కమిటీలో ప్రసంగించాడు

చైనా ప్రజా రిపబ్లిక్‌లో ప్రవేశపెట్టిన కొత్త భూసంస్కరణలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాయని పణిక్కర్ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది

చైనానాయకుల ప్రతిభావిశేషాలను గురించి సర్దార్ పణిక్కర్ సమావేశంలో వివరించుతూ నేడు చైనాలో వున్నది ప్రజాస్వామిక నియంతృత్వం అని తెలియజేశాడు"

భూస్వాములు, విదేశాలతో మరికైన కేపిటలిస్టులు, విప్లవ ప్రతీ ఘాతకులు యీ మూడు వర్గాలకు సంబంధించినవారు "ప్రజలు" అన్న పదంయొక్క నిర్వచనంలోనికి రారని తెలుపుతూ, అందువలన వారికి చట్టరీత్యా ఎలాంటి రక్షణవుండదనీ, వారు కేవలం ప్రజల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వుండాలని స్పష్టం చేశారు

కాంగ్రెసుపార్టీ సమావేశంలో మళ్లీ రేపు పణిక్కర్ ప్రసంగిస్తాడని తెలుస్తోంది

కేంద్రాన్ని సహాయం అర్థించడం అప్రతిష్ఠ

మైసూరు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

బెంగుళూరు, జులై 10

నేడు మైసూరు అసెంబ్లీలో రాష్ట్రంలోని క్షామపరిస్థితి విషయం చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య యిలా అన్నారు

"క్షామప్రాంతాల దుస్థితి నివారించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకొన్నది తగిన సహాయానికై మేము ప్రధాని, ఆర్థికమంత్రి, పైనికాధికారులతో వుత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నాం కాని కేంద్రప్రభుత్వం ప్రత్యేకం ఒక్క మన రాష్ట్రాన్ని వేరుగా చూడడం సాధ్యంగాదని తెలియచేసింది అది గాకపోయినా కిష్టాలు కలిగినప్పుడల్లా అయినదానికీ, కానిదానికీ కేంద్రసహాయం అర్థించడం మన "ప్రతిష్ఠకు, హుందాతనానికి భంగకరం"

రండు నెలలకు పూర్వం కంటె ఈనాడు ఆహారపరిస్థితి అధ్వాన్నంగా వుందనీ, ముంగు వర్షాలు లేకపోతే యింకా అధ్వాన్నం అవుతుందనీ అన్నారు ముఖ్యమంత్రి

ఖైదీ క్యాంపుల పరిశీలనకు ఇండోనీషియా నిరాకృతి

వాషింగ్టన్, జులై 10

కొరియా యుద్ధఖైదీల పరిస్థితిని విచారించేందుకు అమెరికా ఒక కమిషన్‌ను ఏర్పరిచింది అంగులో చేరవలసిందిగా ఇతర దేశాలతోపాటు, భారతదేశాన్ని ఇండోనేషియాను ఆహ్వానించింది

ఇండియా తన నిరాకరణను ఇంతకు పూర్వమే తెలియజేసింది ఇండోనేషియాకూడ తన అసమ్మతిని ఈరోజు తెలిపింది. అయినప్పటికి తన కమిషన్ ప్రయత్నాన్ని అమెరికా విరమించదని అధికారవర్గాలు అంటున్నారు.

ఆర్థిక మంత్రి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

అంతట విశ్వనాథంగారు లేచి సుబ్రహ్మణ్యం బడ్జెటు ప్రతిపాదించినప్పుడు చేసిన ఉపన్యాసాన్ని తీసి "పెద్ద పట్టాదార్లకు అప్పులు యివ్వడానికి వీలుగా ఉదారమైన విధానం అవలంబించ బడుతున్నది" అన్న భాగాన్ని చదివారు

ఆర్థికమంత్రి అది సరికాదు. తప్పు పద్దతి

విశ్వనాథం తప్పు అయితే సవరించడానికే నేను మంత్రిగారి ఉపన్యాసాన్ని చదివాను.

చేనేత పరిశ్రమ

మిల్లు పరిశ్రమకు చేనేత పరిశ్రమకు పోటీ వున్నంతకాలం చేనేత పరిశ్రమకు ఎన్ని సబ్సిడీలు యిచ్చినా చేనేతపరిశ్రమ బాగుపడదు కొన్ని రకాల గుడ్డల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు ప్రత్యేకించినట్లయితే చేనేత పరిశ్రమ కొంతవరకు నిలబడగలదు

ప్రతివారు ప్రభుత్వం ప్రతి పద్దు మీద పెట్టి ఖర్చునపెంచాలనిఅన్నారు.

నాగిరెడ్డి నేను కొన్ని ఖర్చులు తగ్గించాలని అన్నానండి.

పన్నులు ఎంతవరకు వేయాలో అంతవరకేవేశాం. ప్రజలు చెల్లించుకోగల సామార్థ్యాన్ని బట్టే పన్నులువేశాం

అమ్మకపు పన్ను మనం కొనుక్కున్న సరుకునుబట్టి విధించబడుతుంది బీదవారు తక్కువ కొనుక్కుంటే, ఉన్నవారుఎక్కువసరకులుకొనుక్కుంటారు. దాన్నిబట్టే పన్ను విధించబడుతుంది గనుక అమ్మకపు పన్ను సమానంగా విధించబడ్డపన్ను.

ప్రభుత్వం అమ్మకపు పన్నువల్ల వచ్చే ఆదాయాన్ని తక్కువగా అంచనావేసిందని ప్రతి పక్షనాయకుడు ఆరోపించాడు అమ్మకపు పన్నువల్ల 14 5 కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెటులో వుంది.

విశ్వనాథం — మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెటులో అమ్మకపు పన్నువల్ల ఆదాయం 15 కోట్లు 10 లక్షలని చెప్పబడింది. ప్రిలిమినరీ రిపోర్టులో దానివల్ల వచ్చేఆదాయం 15 కోట్ల 58 లక్షలని అంచనా వేయబడింది దీన్నిబట్టి అమ్మకపు పన్నువల్ల ఆదాయం తగ్గేటట్లుకనబడటం లేదు.

సుబ్రహ్మణ్యం మార్చిలో అంచనాలు ఎక్కువ వసూలు కావచ్చనే ఆశాభావంతో వెయ్యబడ్డాయి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇప్పటి పరిస్థితులలో 14 కోట్ల 5 లక్షలు ఆదాయం అమ్మకపు పన్నుద్వారా వచ్చినా సంతోషమే.

పెట్టుబడిఖర్చులక్రింద పెట్టేఖర్చును తగ్గించుతున్నామని, ప్రభుత్వం ప్రాజెక్టులను నిలిపివేయదలచిందని ఆరోపించుతున్నారు. ప్రభుత్వం ఏప్రాజెక్టునూ నిలంబన చేయదలచలేదు, నిలపదలచలేదు. అందువల్ల మన ఆహారోత్పత్తి పెరగటమే గాకుండా చౌకగా విద్యుచ్ఛక్తి కూడ లభిస్తుంది.

ప్రొహిబిషన్

ప్రొహిబిషన్ తొలగించుమంటున్నారు ప్రొహిబిషన్‌వల్ల 16 కోట్ల ఆదాయం పోతున్నదంటున్నారు కల్లుత్రాగేవారిలో 100 కి 95 మంది హరిజనులు ప్రొహిబిషన్ రద్దుచేస్తే ప్రజలందరిలోకి నిరుపేదలైన హరిజనులమీద పన్ను భారం పడుతుంది పేదలపై పన్ను భారం పడకూడదను కునేవారంతా ప్రొహిబిషన్ వుండాలంటారు. టీ, కాఫీ తోటలపై పన్ను విధించుతాను.

భూమి శిస్తుపై పన్ను

భూమి శిస్తుపై పన్నును విమర్శించుతూ కొంతమంది సభ్యులువ్యవసాయాదాయాలపై పన్ను విధించాలంటున్నారు. కాని వ్యవసాయాదాయపుపన్ను అంటే అనేకమైన లెక్కలు అట్టిపెట్టాలి. ఇది చిక్కులతో కూడిన పని. భార్యలందరినీ యీ లెక్కలతోకూడిన పని చెయ్యమంటారా? ఆదాయపు లెక్కలు కట్టడమంటే వ్యాపారంలో వేరు, వ్యవసాయంలో వేరు, అందుకనే నేను ఈ భూమి శిస్తుపై సర్‌ఛార్జీ తలపెట్టాను

అభివృద్ధి పన్ను

ఇరిగేషన్ పన్నులకు ప్రభుత్వసామ్యప్రజలందరి సొమ్ము - ఖర్చు పెడుతున్నాం. ఆ సొమ్ముతో నిర్మించే ప్రాజెక్టు అందరి సొత్తు అవుతుంది ప్రాజెక్టువల్ల ప్రజల ఆదాయం పెరుగుతుంది ఈవిధంగా కష్టపడకుండా వచ్చిన ఆదాయంలో ప్రభుత్వం కొంత పాలు కావాలనడం న్యాయంకాదా?

కమ్యూనిటీ ప్రాజెక్టులు

ఈ ప్రాజెక్టులకు పెట్టే ఖర్చంతా అమెరికావారిదని, అమెరికా పెట్టుబడులు వాటివెనుక ఉన్నాయని, అందువల్ల మనదేశం అమెరికా దాస్యంక్రిందికి పోయిందని కొంతమంది అంటున్నారు మనదేశం పరాయి దాస్యంక్రిందకు తిరిగి పోవాలని ప్రభుత్వంవాంఛించడం లేదు. అది అమెరికా అయినా, చైనా అయినా, రష్యాఅయినాసరే ఆ పరాయి దేశం దాస్యానికి మనదేశం పోవాలని నేను కోరడంలేదు

రాయలసీమ అభివృద్ధి కావాలని, అక్కడ పదేపదే కరువు రాకుండా నివారించబడాలని నేను కోరుతున్నా సాధ్యమైనంత త్వరలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేయాలని నేను అనుకుంటున్నా. ఇప్పటికప్పుడే అభివృద్ధి చేయాలని నాగిరెడ్డి కోరడని ఆశించుతాను

మన సిద్ధాంత విభేదాలు ఎలా వున్నా తతమ్మా విభేదాలను తొలగించుకొని అందరం కలసి పనిచేద్దాం. సుబ్రహ్మణ్యంగారి సమాధానం తరువాత సభ శనివారం 10 గంటలకు వాయిదా వేయబడింది

బజారు ధరలు

విజయవాడ, జులై 11

(మధ్యాహ్నం గం. 12-30)

బంగారం ధరలు

వేలిమి(మైసూరుపాగా)	తులకి	90-0-0
మూసా	,,	89-0-0
నవరసు	1 కి	62-0-0
వెండి 100 తులాలు		156-0-0
,,	తు 1 కి	1-10-0

ధాన్యం ధరలు

24 నంబరు ధాన్యం	164 పౌ రు	28/-
12 నంబరు	,,	27/
అక్కుళ్ళు	,,	25/-
కుసుమలు	,,	25/-

బియ్యం ధరలు

24 నంబరు బియ్యం	246 పౌ రు	64/-
12 నంబరు బియ్యం	,,	62/-
అక్కుళ్ళు	,,	60/-
కుసుమ	,,	60/-

అపరాల ధరలు

మినుములు	240 పౌ బస్తా	59/-
పెసలు	,,	48/

కృష్ణా డిస్ట్రిక్టు ప్రొడ్యూస్ మార్కెటింగుబోర్డు

24 నం॥ బియ్యం	246 పౌ రు	64/-
12 నం॥ బియ్యం	,,	68/-
ముతక బియ్యం	,,	47/-
మినుములు	240 పౌ రు	59/-
పెసలు	,,	51/-

కౌన్సిల్‌లో చర్చ

(1 వ పేజీ తరువాయి)

గింది గత 5 సం॥లుగా ఏం జరిగింది? కృష్ణాజిల్లాలో నగ్న ప్రదర్శనాలు చేయించారు ఫలితంగా 12 సీట్లలో 10 సీట్లు పోయాయి ఇంకా కళ్ళు తెరవకపోతే, ఆంధ్రలో కాంగ్రెసు సమూలంగా తుడిచిపెట్టుకపోతుంది.

నిన్న ఒక మిత్రుడు ఆంధ్రరాష్ట్రం వస్తే కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువ అవుతుందన్నాడు రాష్ట్రం ఇవ్వకపోతే ఇంకా ఎక్కువయ్యే అవకాశంవుంది. ఇప్పుడు మీకు 40 సీట్లు వచ్చాయి. అప్పుడసలేరావు.

రాయలసీమలో ప్రాజెక్టులు నిర్మించాలి రాయలసీమకు, విశాఖకు మిగతా ప్రాంతాలకన్నా ప్రాధాన్యత ఇవ్వాలి కృష్ణాపెన్నారువల్ల కడపజిల్లాలో 66 గ్రామాలు మునిగిపోతాయి సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల ప్రాజెక్టులకు పూనుకోవాలి

సయ్యద్ మహబూబ్

అనంతరం సయ్యద్ మహబూబ్ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ఇలా అన్నారు.

"రైతులకు ముక్తి కల్గిస్తారని, ప్రజలకు సౌఖ్యం చేకూర్చుతారని అనుకున్నాం కాని బడ్జెటు చూస్తే మధ్యతరగతిరైతులు బీదవారుగాను, బీదలు కూలీలుగాను, కూలీలు భిక్షకులుగాను, తయారవుతారని దృఢమవుతోంది

ఈపెద్దలే పన్నులు తగ్గిస్తామని చెప్పారు. కాని లోటు పూర్తిచేయటానికి నేచు పన్నులు వేయాల్సివచ్చిందని అంటారు.

భూమిశిస్తు సర్‌ఛార్జీ

కనీస ప్రమాణం 50/ రు శిస్తు చెల్లించే వారికని అన్నారు కాని డెల్టా ప్రాంతంలో 4 ఎకరములున్న వాళ్ళుకూడా పన్ను చెల్లించాలి అట్టి వారి కుటుంబానికి నికరాదాయం సం॥నకు రు 450 లు మాత్రమే వస్తుందని లెక్కలు వేశారు రావు కమిటీ కుటుంబానికి రు. 1800 లు కావాలని చెప్పింది అలాంటి పరిస్థితుల్లో యీ పన్ను చాలా అన్యాయమైనది. ప్రజాభీష్టాన్ని పాటించకూడా ప్రజల సలహాను పొందకుండా పన్నులు వేయటం అధర్మమవుతుంది.

కాని మిత్రులు యీ కనీస ప్రమాణాన్ని రు 100 లు శిస్తువరకు పెంచాలని సూచిస్తున్నారు రు 100 శిస్తు చెల్లించే కుటుంబంయొక్క నికరాదాయం రు850 లు మాత్రమే అప్పుడు కూడా యిట్టి అన్యాయమే అవుతుంది బడ్జెటు లోటు పూర్తిచేయటానికి పన్నుల భారం ఎక్కువ చేయటం సరికాదు

బస్సులపై పన్ను.

బస్సు ప్రయాణీకులమీద పన్ను - 1947 లో పారిశ్రామిక సలహా సంఘం రిపోర్టు యిచ్చింది. దాని ప్రకారం బస్సు యజమానికి బస్సు 1 కి పాలుకు రు 4000/- లు లాభం చూపిన, మన రాష్ట్రంలో బస్సు యజమానులకు 2 కోట్ల రూపాయలు వెళుతుందని చెప్పింది రాష్ట్రంలో వున్న మోటారు కార్మికుల సంఖ్య 50,000 వారికి తగిన సౌకర్యాలు ఏర్పరచుటకు ప్రభుత్వం ఏమి చర్యతీసుకుంది. వారి అవసరాలకు ఏవిధంగా తోడ్పడింది ఆ కార్మికులు, డ్రైవర్లు ఉదయం 5 గం॥ నుండి సాయంత్రం 8 గంటలవరకు పనిచేస్తున్నారు కాని, వారికి జీతాలు వచ్చిన లాభాలలో పోల్చిచూస్తే బహుస్వల్పం. అంతే కాకుండా ఎక్కువగా పనిచేస్తున్నారు వారిని యజమానులు పీల్చి పిప్పచేస్తూ లాభాలు గడిస్తున్నారు.

కార్మికుల పరిస్థితి

1948 లో మోటారు కార్మికుల సమ్మెలు జరిగాయి. ఫలితంగా ఒక విచార